నవతెలంగాణ

ఆదిలాబాద్

1

బుధవారం | సెప్టెంబర్ 25, 2024 | www.navatelangana.com

పోలీసుల ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పోలీసులు, యువత సత్సంబంధాలు మెరుగుపరచాలని, యువత అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనే సదుద్దేశంతో జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో మెగా వాలీబాల్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నామని ఎస్పీ గౌష్ ఆలం మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 27న గుడిహత్నూర్ మండల మోడల్ స్కూల్‌లో ఉదయం 8గంటలకు మెగా వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం కానుందన్నారు. ఇందులో జిల్లాలోని ప్రతి యువ జట్టు పాల్గొనేలా ఆహ్వానం పలుకుతున్నామన్నారు. టోర్నమెంట్‌లో పాల్గొనదలచిన వారు ఇచ్చోడ సీఐ 8712659936, గుడిహత్నూర్ ఎస్సై 8712659946, నేరడిగొండ ఎస్సై 8712659947, సిరికొండ ఎస్సై 8712659948ను ఈనెల 26 సాయంత్రం 6 గంటల లోపు సంప్రదించవచ్చని పేర్కొన్నారు. ఎంట్రీ ఉచితమని, ప్రథమ బహుమతి రూ.10,116, ద్వితీయ బహుమతి రూ. 8,116, తృతీయ బహుమతి రూ.5,116 ఉంటుందని పేర్కొన్నారు. టోర్నమెంట్ ఈ నెల 27, 28, 29 తేదీల్లో కొనసాగుతుందని పేర్కొన్నారు.

బాధితురాలికి మెరుగైన వైద్యం

నవతెలంగాణ-ఉట్నూర్

హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జైనూర్ బాధితురాలిని రాష్ట్ర పంచాయతీరాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పరామర్శించారు. డాక్టర్లతో మాట్లాడి మహిళ ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. మెరుగైన వైద్యాన్ని అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి, ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బాధితురాలికి మెరుగైన వైద్యం అందజేస్తోందన్నారు. త్వరలో ప్లాస్టిక్ సర్జరీ చేయిస్తామని తెలిపారు. ప్రభుత్వం బాధితురాలికి అన్ని విధాలుగా అండగా ఉండి న్యాయం చేస్తుందని పేర్కొన్నారు. ఘటనకు కారకుడైన నిందితుడిని జైలుకు పంపామని, అతనిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



సందట్లో సడేమియాలు..!

- పోడు భూములకు పట్టాలిప్పిస్తామని రైతుల నుండి డబ్బులు వసూలు
- పోలీసులకు ఫిర్యాదు చేసిన రైతులు

వారంతా బీసీలు. 45 ఏండ్లుగా అటవీ భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరు బీసీలు కాబట్టి వీరికి అటవీ హక్కు చట్టం ప్రకారం పట్టాలు వచ్చే అవకాశమే లేదు. ఇటీవల వీరంతా హైదరాబాద్‌కు వెళ్లి మంత్రి సీతక్కను కలిసి తమ గోడు వెళ్లబోసుకోగా సమస్య పరిష్కారానికి ఆమె హామీ ఇచ్చింది. ఇదే అదునుగా భావించిన సందట్లో సడేమియాలు రైతుల నుండి డబ్బులు వసూలు చేయడం ప్రారంభించారు. వారిని నమ్మి మోసపోయామని తెలుసుకున్న రైతులు ఇప్పుడు లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయించారు.

నవతెలంగాణ-కాగజ్‌నగర్

సిర్పూర్(టి) మండలంలోని ఇటికల్‌పహాడ్ గ్రామం మండల కేంద్రానికి ఎనిమిది కిలోమీటర్ల దూరంలో దట్టమైన అటవీ ప్రాంతంలో ఉంటుంది. ఈ గ్రామానికి రోడ్డు సౌకర్యం లేదు. గ్రామంలో ఉన్నవారంతా బీసీలే. ఈ గ్రామం చుట్టూ అటవీ ప్రాంతం కావడంతో 45 ఏళ్లుగా వీరు ఆ భూములనే సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఆరేళ్లుగా అటవీ అధికారులు ఆ భూములు మావేనంటూ రైతులు సాగు చేసుకోకుండా అడ్డుపడుతున్నారు. ప్రత్యామ్నాయంగా తమకు ఇతర ప్రాంతంలో భూములు చూపిస్తే ఆ భూములను సాగు చేసుకుంటూ బతుకుతామని వారు వేడుకున్నా అటవీ అధికారులు పట్టించుకోవడం లేదు. భూముల కేటాయింపు బాధ్యత తమది కాదని, ప్రభుత్వానిదని చేతులు లేపేస్తున్నారు.

సడేమియాలు ఎక్కడి నుండి వచ్చారు?

గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆ ప్రభుత్వమైనా తమకేదైనా దారి చూపిస్తుందని వారు ఆశతో ఎదురు చూశారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులను జూన్ 22న ఇక్కడి నుండి హైదరాబాద్‌కు తీసుకెళ్లి జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్కను కలిపించారు. పాత భూములు విడిచిపెట్టవద్దు, కొత్తగా భూములు కొట్టవద్దంటూ మంత్రి సీతక్క రైతులకు తెలిపి, వీరి సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చారు. అనంతరం ఆసిఫాబాద్‌లో కలెక్టర్ సమక్షంలో రైతులు, అటవీ అధికారులు చర్చలు జరిపారు. ఈ చర్చలలో 166 కుటుంబాలకు ప్రతి కుటుంబానికి నాలుగెకరాలు కేటాయించేందుకు నిర్ణయం జరిగింది. ఇటికల్‌పహాడ్ గ్రామంలో ఉంటూ అడ గ్రామంలో వ్యవసాయ భూములు ఉన్న కొంతమందికి అప్పట్లో అడ ప్రాజెక్టు కింద పరిహారం అందింది. ఇలాంటి కుటుంబాలు 40 ఉండడంతో వీరికి రెండెకరాల చొప్పున కేటాయించేందుకు నిర్ణయించారు. దీన్ని అదునుగా తీసుకున్న కొంతమంది భూములకు పట్టాలిప్పిస్తున్నట్లు చెప్పి ఒక్కో ఎకరానికి రూ.700 చొప్పున వసూలు చేశారు. మొత్తం 662 ఎకరాలకు ఈ విధంగా వసూలు చేశారు. దీనికి ముందు హైదరాబాద్‌కు వెళ్లేందుకు ఖర్చుల పేరిట ప్రతి కుటుంబానికి ఒకసారి రూ.500, మరోసారి రూ.2000 చొప్పున 206 కుటుంబాల నుండి వసూలు చేశారు. ఈ విధంగా సుమారుగా రూ.10లక్షల వరకు అమాయక రైతుల నుండి వసూలు చేశారు.

అసలు భూమెక్కడ ఉంది?

ఈ గ్రామంలో 206 కుటుంబాలు ఉండగా, 900 వరకు జనాభా ఉంది. ప్రస్తుతం గ్రామ పరిసర ప్రాంతంలో 600 ఎకరాల వరకు భూమి ఉండగా, ఇందులో సాగుకు అనుకూలంగా ఉన్న భూమి 400 ఎకరాల వరకు ఉంది. మిగిలిన 200 ఎకరాల భూమి రాళ్లు, రప్పలతో నిండి ఉంది. అధికారులు హామీ ఇచ్చిన ప్రకారం 166 కుటుంబాలకు నాలుగెకరాల చొప్పున అంటే 664 ఎకరాల భూమి అవసరం. మిగిలిన 40 కుటుంబాలకు 2ఎకరాల చొప్పున అంటే 80 ఎకరాల భూమి కావాలి. మొత్తంగా 744 ఎకరాల భూమి కావాల్సి ఉండగా, ఇక్కడ సాగుకు అనుకూలంగా ఉన్న భూమి కేవలం 400 ఎకరాలు మాత్రమే ఉంది. ఇక్కడే మరో వివాదానికి తెర లేసింది. ప్రస్తుతం కొంతమంది రైతుల వద్ద నాలుగెకరాలకు మించి భూమి ఉంది. ఇందులో నుండి నాలుగెకరాలను ఆ రైతుకు ఇచ్చి మిగిలిన భూమిని మరో రైతుకు ఇవ్వాలి. కాని ఇప్పటికే సాగు చేస్తున్న ఆ రైతు నాలుగెకరాలకు మించి ఉన్న భూమిని తన కుటుంబసభ్యులలో ఒకరికి ఇవ్వాలే తప్ప ఇతరులకు ఎలా ఇస్తారంటూ ప్రశ్నిస్తున్నాడు. ఇన్నేళ్ల నుండి తాను సాగు చేసుకుంటున్న భూమిని తాను ఇతరులకు ఎలా ఇస్తానని ఆ రైతు వాదన. ఇన్నాళ్లు కలిసి మెలిసి ఉన్న రైతుల మధ్య ఇప్పుడు ఘర్షణ వాతావరణం నెలకుంటోంది. అటు పట్టాల ఆశతో సడేమియాలకు డబ్బులు ఇచ్చి మోసపోవడం ఒక ఎత్తయితే, మరో వైపు చేతిలో ఉన్న భూమిని అధికారులు ఇతరులకు ఇస్తామని చెబుతుండడం ఆ రైతులలో ఆందోళన కల్గిస్తోంది.



ఇటికల్‌పహాడ్ గ్రామం



పెద్ద మనుషులను నమ్మి మోసపోయాం : పెట్కులే శేఖర్, గ్రామస్తుడు

మా భూములకు పట్టాలిప్పిస్తామంటే నమ్మి పెద్ద మనుషులకు డబ్బులిచ్చాం. హైదరాబాద్, ఆసిఫాబాద్ అన్నీ తిరిగాం. ఫలితం లేదు. అటు డబ్బులు పోయాయి. ఇటు భూములు పోతున్నాయి. డబ్బులు ఇవ్వమంటే ఇవ్వడం లేదు. మాకు డబ్బులు కావాలి.



పోలీసులకు ఫిర్యాదు చేశాం : అదె కాశీనాథ్, గ్రామస్తుడు

మా వద్ద తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వాలని, డబ్బులు వసూలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశాం. గ్రామంలో 2,500 ఎకరాల భూమి ఉంటే ఆరేళ్ల నుండి ఫారెస్ట్ అధికారులు మొత్తం గుంజుకుంటున్నారు. ఇప్పుడు మిగిలింది కేవలం 400 ఎకరాల భూమి మాత్రమే. ఇది కూడా గుంజుకుంటే మా పరిస్థితి ఏంటి? డబ్బులిస్తే పట్టాలు వస్తాయంటే నమ్మి మోసపోయాం.

ఫిర్యాదు వచ్చింది.. విచారణ జరుపుతున్నాం : కమలాకర్, ఎస్ఐ, సిర్పూర్(టి)

ఇటికల్‌పహాడ్ రైతుల నుండి ఫిర్యాదు వచ్చింది. దీనిపై విచారణ జరిపిన అనంతరం చర్యలు తీసుకుంటాం.

నోటికి నల్ల గుడ్డలతో టోల్‌ప్లాజా కార్మికుల నిరసన



నవతెలంగాణ-జైనథ్

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్, ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మంగళవారం పిప్పర్‌వాడ టోల్‌ప్లాజా కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో నోటికి నల్ల గుడ్డలు ధరించి నిరసన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు కార్మికుల కుటుంబాలను రోడ్డున పడేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా వ్యవహరిస్తూ కార్మికుల పట్ల కర్కశంగా నిర్ణయాల తీసుకుంటోందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం వైఖరి ఇలాగే కొనసాగితే పెద్ద ఎత్తున నిరసనలు తెలుపుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు అక్నూర్ సంతోష్, ప్రధాన కార్యదర్శి విలాస్, ఉపాధ్యక్షులు పురుషోత్తం, యూనియన్ సభ్యులు ముడుపు ప్రశాంత్‌రెడ్డి, ప్రభాకర్, మశ్చందర్, రమేష్, ఆశన్న పాల్గొన్నారు.

కాలువ నీటిని విడుదల చేయాలని నిరసన



నవతెలంగాణ-బజార్‌హత్నూర్

మండలంలోని గిర్నూర్ సమీపంలో గల కాలువ నీటిని విడుదల చేయాలని వివిధ గ్రామాల రైతులు రోడ్డుపై నిరసన చేపట్టారు. మంగళవారం సొనాల, ఇచ్చోడ ఆర్అండ్‌బీ రహదారిపై బైటాయించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వర్షాలు పడక పంటలు ఎండిపోతున్నాయని, కెనాల్ నీటిని విడుదల చేస్తే పంటలకు నీరు అందించవచ్చని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డుపై బైటాయించడంతో కాసేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న ఇరిగేషన్ ఏఈ తిరుపతి కాల్వ నీటిని వెంటనే విడుదల చేస్తామని చెప్పడంతో నిరసన విరమించారు.

ఆయిల్ ఫామ్ మొక్కల పరిశీలన



నవతెలంగాణ-ముధోల్

మండలంలోని తరోడా, న్యూపిప్రి గ్రామ శివారులో రైతులు సాగు చేస్తున్న ఆయిల్ ఫామ్ మొక్కలను మంగళవారం అడిషినల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. ఆయిల్ ఫామ్ మొక్కలు పెంచుతున్న రైతులు 4 సంవత్సరాలు అంతర పంటలు వేసుకోవచ్చని, 4 సంవత్సరాల తర్వాత పంట కాపుకు వస్తుందని పేర్కొన్నారు. ఆయిల్ ఫామ్‌కు రాయితీపై ఇచ్చిన డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను పరిశీలించారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు వంద శాతం, బీసీ సన్న, చిన్నకారు రైతులకు 90 శాతం రాయితీపై పరికరాలు అందజేస్తున్నామన్నారు. ఆయిల్ ఫామ్ పంటను సాగు చేసి అధిక దిగుబడులు సాధించవచ్చని పేర్కొన్నారు. రైతులు పండించిన ఆయిల్ ఫామ్ పంటను జిల్లాలోనే కొనుగోలు చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి రమణ, డివిజన్ ఉద్యాన అధికారి జావిద్ పాషా, ఆయిల్ ఫామ్ కంపెనీ ఏరియా మేనేజర్ ప్రణీత్ కుమార్, ఎంపిడిఓ శివకుమార్, ఎపిఓ శిరీషారెడ్డి, ఆయిల్ ఫామ్ అధికారులు ఎండి, మోయిన్ మియా, ఆడెపు శేఖర్, రైతులు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం



నవతెలంగాణ-తాండూర్

మహిళా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే గడ్డం వినోద్ తెలిపారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో లబ్దిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు చేపట్టిందని తెలిపారు. ఉచిత బస్సు సౌకర్యం, సబ్సిడీ గ్యాస్ వంటి పథకాలు మహిళల సంక్షేమం కోసం ప్రవేశపెట్టామని తెలిపారు. రాబోయే రోజులలో మహిళలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనంతరం మండలంలోని రేచిని రైల్వేస్టేషన్‌ను సందర్శించారు. అక్కడ నెలకొన్న సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. నేషనల్ హైవే నుండి రైల్వేస్టేషన్ వరకు రోడ్డు సౌకర్యం కల్పించేందుకు నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మండలంలో రూ.6.65కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. మండలం ప్రజలకు తాగడానికి ఎల్లంపల్లి నుండి గోదావరి నీరు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో హరికృష్ణ, తహసీల్దార్ రోహిత్, ఎంపీడీవో శ్రీనివాస్, సిఐ కుమారస్వామి, కాంగ్రెస్ మండలాధ్యక్షులు ఈసా, సీనియర్ నాయకుడు సిరంగి శంకర్ పాల్గొన్నారు.

రోడ్డు సౌకర్యం కల్పించాలి



బేల: మండలంలోని సాంగ్వి పంచాయతీ పరిధిలోని మీది పాటగూడ గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని, గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించి ప్రజా సమస్యలు పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు లంకా రాఘవులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మీది పాటగూడ గ్రామంలో గ్రామ శాఖ మహాసభలు నిర్వహించారు. ముందుగా జెండా ఆవిష్కరణ చేసి అమరులకు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి రోడ్డు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గ్రామంలో 35 కుటుంబాలకు ఒక మంచి నీటి బోర్ కూడా లేదని, మంచి నీటి కోసం గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పాఠశాలకు సొంత భవనం, అంగన్వాడీ సెంటర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ శాఖ మహాసభల్లో గ్రామ సమస్యలపై పోరాట కార్యాచరణ రూపొందించారు. శాఖ కార్యదర్శిగా తొడసం మోతీరాంను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తొడసం భీంరావు, పూసం సచిన్, ఆత్రం కిష్టన్న గ్రామ పటేల్ దేవ్‌రావు, శంభు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

క్రీడలతో నాయకత్వ లక్షణాలు పెరుగుతాయి : నిహారిక



ఆదిలాబాద్‌టౌన్ : క్రీడలతో నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని, పోటీల్లో ఓడిపోయిన వారు నిరుత్సహ పడకుండా కఠోర శ్రమతో రాణించాలని ట్రైబల్ వెల్ఫేర్ ఏటీడీఓ నిహారిక అన్నారు. మంగళవారం ఆదిలాబాద్ డివిజన్ స్థాయి గిరిజన క్రీడోత్సవాలను పట్టణంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో నిర్వహించారు. దీనికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. డివిజన్‌లోని ఆశ్రమ పాఠశాలకు చెందిన అండర్ 14, 17 బాలబాలికలకు వేర్వేరుగా కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్, చెస్, క్యారం, అర్చరీ, టెనికైట్‌లో పోటీలు నిర్వహించారు. ఇక్కడ ప్రతిభ కనబర్చిన వారిని ఈ నెల 27న ఉట్నూర్‌లోని కేబీ కాంప్లెక్స్‌లో నిర్వహించే జోనల్ స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు గిరిజన క్రీడాల అభివృద్ధి అధికారి పార్థసారథి తెలిపారు. ఈ సందర్భంగా ఏటీడీఓ మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థుల కోసం ప్రతి ఏటా క్రీడ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. డివిజన్, జోనల్, రాష్ట్ర స్థాయిలో వివిధ క్రీడ అంశాల్లో పోటీలు జరుగుతాయన్నారు. విద్యార్థులు ఉత్సహంగా పాల్గొంటున్నారన్నారు. ఇటీవల కొలాం ఆశ్రమ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు హాకీ అకాడమీకి ఎంపికయ్యారని తెలిపారు. క్రీడలతోనే మంచి భవిష్యత్తు ఉంటుందని, ఇవి శారీరక, మానసికంగా దృఢంగా తయారు చేయడంతో పాటు నాయకత్వ లక్షణాలను బయటకు తీస్తాయన్నారు. ఓడిపోయిన వారు నిరాశ చెందకుండా మళ్లీ వచ్చే పోటీలకు నిరంతరం శ్రమించి సన్నద్ధం కావాలన్నారు. క్రీడ స్ఫూర్తితో ముందుకు సాగుతూ జోనల్, రాష్ట్ర స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎస్జీఎఫ్ కార్యదర్శి కాంతారావ్, క్రీడల ఇన్‌చార్జి లక్ష్మణ్ పవర్, గోపాల్, రవీందర్, శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు నారాయణరావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

25న ఐద్వా మహాసభలను జయప్రదం చేయండి



ఆదిలాబాద్‌టౌన్ : ఐద్వా(అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం) జిల్లా నాలుగవ మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి లంక జమున పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని సుందరయ్య భవనంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 25న పట్టణంలో జరగబోయే మహాసభలలో మూడు సంవత్సరాల్లో సంఘం ఆధ్వర్యంలో చేసిన కృషిని సమీక్షించుకుంటామన్నారు. భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకుంటామని తెలిపారు. అలాగే జిల్లాలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై తీర్మానాలు చేస్తామని పేర్కొన్నారు. సమస్యలను జిల్లా అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు. మహాసభల సందర్భంగా నూతన జిల్లా కమిటీని ఎన్నుకుంటామన్నారు. జిల్లా వ్యాప్తంగా 200 మంది ప్రతినిధులు హాజరవుతున్నారని పేర్కొన్నారు. సమావేశంలో ఐద్వా జిల్లా అధ్యక్షులు కోవే శకుంతల, జిల్లా కమిటీ సభ్యులు ఆర్.మంజుల, పంచపూల, విజయ, పొచ్చక్క పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుండే చట్టాలు తెలుసుకోవాలి



ఆదిలాబాద్‌టౌన్: దేశంలో ఐదు వేల వరకు చట్టాలున్నాయని, వాటి గురించి తెలుసుకోవడం కష్టమే అయిన అవసరమైన కొన్ని చట్టాల గురించి విద్యార్థి దశ నుంచే తెలుసుకోవాలని డీఎల్ఎస్ఏ కార్యదర్శి సౌజన్య సూచించారు. మంగళవారం పట్టణంలోని ఖానాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో న్యాయసేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. దీనికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చట్టాలు అనేకంగా ఉన్నాయని, వాటిలో నిత్యం అవసరమయ్యే చట్టాల గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలు, హక్కుల ఉల్లంఘనలకు ఏ చట్టాలున్నాయో తెలియజేడానికి సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. చిన్న పిల్లల కోసం బాల్య వివాహాలు, బాల కార్మికుల చట్టాలున్నాయి. జువైనల్, ఫోక్సో యాక్టులు కూడా ఉన్నాయని తెలిపారు. వీటిని తెలుసుకుంటు సమాజంలో రక్షణగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిలర్ గంగారాం, డిప్యూటి లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిలర్ అర్గుల అశోక్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిలర్ ఉమేష్‌రావ్ డోలే, పాఠశాల హెచ్ఎం సంతోష్, ఉపాధ్యాయులు అనిల్, శీతల్, ప్రశాంత్ పాల్గొన్నారు.

విద్యార్థుల హాజరు శాతం పెంచాలి

ముధోల్ : కళాశాలలో విద్యార్థుల హాజరు శాతం పెంచాలని డీఐఈఓ పరుశు రాం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు తప్పకుండ కళాశాలకు హాజరు కావాలని పేర్కొన్నారు. అధ్యాపకులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి పలు సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సునీల్, అధ్యాపకులు ఉన్నారు.

కుష్ఠురహిత సమాజానికి కృషి చేయాలి



బజార్‌హత్నూర్ : కుష్ఠు రహిత సమాజం కోసం వైద్య సిబ్బందితో పాటు ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని కుష్ఠు వ్యాధి నివారణ రాష్ట్ర బృందం సభ్యులు జాన్‌బాబు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీని బృందంతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశాలకు కుష్ఠు వ్యాధి నివారణపై అవగాహన కల్పించి పలు సూచనలు చేశారు. వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తిస్తే ఎలాంటి వైకల్యం రాకుండా మందులు, మాత్రలతోనే పూర్తిగా నయం చేయవచ్చన్నారు. చర్మంపై స్పర్శ లేని రాగి రంగు మచ్చలు, నొప్పితో కూడిన నరాలు, తిమ్మిర్లు, నొప్పిలేని పుండ్లు మొదలైన లక్షణాలు ఉన్న వారిని గుర్తించి ఆరోగ్య కేంద్రాల్లో పరీక్షలు చేయించాలన్నారు. వ్యాధి నిర్ధారణ, సకాలంలో వైద్యం అందించటం ద్వారా వ్యాధిని నియంత్రించవచ్చన్నారు. వర్షాకాలంలో ప్రజలకు ఆహార అలవాట్లపై శ్రద్ధ తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో బృందం సభ్యులు డీపీఎంవో సకలరెడ్డి, వెంకటేశ్వరచారి, ఎం.శ్రీనివాస్, సుధాకర్, జిల్లా అధికారులు గజానన్, మధుసూదన్‌రావ్, రమేష్ స్థానిక వైద్యాధికారి భీంరావు, హెచ్ఈవో సూర్యప్రకాష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యమకారులను గుర్తించని బీఆర్ఎస్



ఆదిలాబాద్‌టౌన్: తెలంగాణ ఉద్యమంలో పోరాడిన వారిని బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని, అమరవీరుల కుటుంబాలను కూడా గుర్తించలేదని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దాసరి శ్రీశైలం అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రజాసేవ భవన్‌లో సంఘం జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం అనేక మంది ఉద్యమించారన్నారు. తెలంగాణ వచ్చిన తరువాత అధికారం చేపట్టిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఉద్యమకారులను పట్టించుకోలేదన్నారు. పదేండ్ల కాలంలో కొందరిని మాత్రమే గుర్తించారని, మిగతా వారిని విస్మరించారన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో ఉద్యమకారులకు, అమరవీరుల కుటుంబాలను గుర్తిస్తామని, వారికి సంక్షేమ పథకాలు, ఇతర కార్పొరేషన్ చైర్మెన్ పదవులను పొందుపరిచిందన్నారు. దీన్ని స్వాగతిస్తున్నామని, ఉద్యమకారులకు సరైన గుర్తింపు ఇవ్వాలని కోరారు. జిల్లాల వారీగా సమావేశాలు నిర్వహించి ఉద్యమకారుల వివరాలను సేకరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి శ్రావణ్ నాయక్, కాంగ్రెస్ నాయకులు గిమ్మ సంతోష్, మల్లారెడ్డి, ఉద్యమకారులు తిరుపతిరెడ్డి, తుడుం రాములు, రామోజు ఆంజనేయులు, ప్రశాంత్, సయ్యద్ సుజాత్ అలీ, నరేందర్, శివయ్య, భూపెల్లి శ్రీధర్ పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

వేమనపల్లి : మండలంలోని నీల్వాయి గ్రామానికి చెందిన ఈర్ల పోశం ఇటీవల అనారోగ్యానికి గురై మరణించగా విషయం తెలుసుకున్న చిన్న నాటి మిత్రులు తలా కొంత వేసుకుని రెండు బియ్యం కట్టలు, రూ.5000 ఆర్థిక సాయం అందజేశారు. మంగళవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో హమీద్‌ఖాన్, కుడుకల శ్రీనివాస్, కొండపెల్లి సురేష్, అల్లూరి కిషన్, శ్రీరాముల సత్యం, కుమ్మరి విజయ్, మోర్ల మొండి, దుర్గం తిరుపతి, మేడ శ్రావణ్‌రెడ్డి, జాడి వెంకటేష్, చెన్నూరి రమేష్, అరిగెల సంతోష్, వేమునూరి మహేశ్వర్‌రెడ్డి, కుమ్మరి బాపు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్-నిర్మల్
బుధవారం | సెప్టెంబర్ 25, 2024 | www.navatelangana.com

మాదకద్రవ్యాల నిర్మూలనలపై అవగాహన

నవతెలంగాణ-లోకేశ్వరం

సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ ముధోల్ నియోజకవర్గ డైరెక్టర్ డాక్టర్ సాప పండరి ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎవరు కూడా గంజాయి, సిగరెట్, బీడీ, తంబాకు, కొకైన్ వంటి మాదకద్రవ్యాలకు ఆకర్షితులు కాకూడదని, మత్తు వల్ల మన జీవితం చిత్తు అవుతుందని తెలియజేశారు. అదేవిధంగా ముధోల్ నియోజకవర్గ వైస్ చైర్మెన్ పెంటాజీ విద్యార్థులను ఉద్దేశించి మ్యాజిక్, మ్యూజిక్ ద్వారా మాదకద్రవ్యాలను ఉపయోగించకూడదని, ఉపయోగించినట్టయితే



పరిణామాలు ప్రాణాలు పోయే వరకు ఉంటాయని, అటువంటప్పుడు తల్లిదండ్రులు తట్టుకోలేరని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ గౌతం, అధ్యాపకులు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, నవీన్, చిన్నయ్య, విఠల్, ప్రమీల, సాయినాథ్, హరీశ్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

పిడుగు పాటుకు పశువుల మృత్యువాత

నవతెలంగాణ-లోకేశ్వరం

పిడుగు పాటుకు పశువులు మృత్యువాత పడ్డ సంఘటన మండలంలోని రాయాపూర్ కాండ్లిలో సోమవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. స్థానికులు, పశువుల యాజమాని తెలిపిన వివరాల ప్రకారం.. రాయాపూర్ కాండ్లి గ్రామానికి చెందిన మక్కాజి లింగురాం రోజులాగే రెండు ఎద్దులను, ఒక లేగ దూడను ఆరుబయట కట్టివేశాడు. సోమవారం రాత్రి ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురవగా ఆ సమయంలో పశువులు పిడుగు పాటుకు గురై ఘటన స్థలంలోనే మూడు పశువులు మృత్యువాత పడ్డాయి. మృతి చెందిన పశువుల విలువ దాదాపు రూ.2లక్షలు వరకు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ స్పందించి తనకు నష్ట పరిహారం అందించాలని భాదిత రైతు ఆవేదన వ్యక్తం చేశాడు.



మౌలిక సదుపాయాలు కల్పించాలి

- భగత్‌సింగ్ కాలనీ శాఖ మహాసభలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

భగత్‌సింగ్ నగర్ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని సీపీఐ(ఎం) జిల్లా ప్రధాన కార్యదర్శి దర్శనాల మల్లేష్ డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఐ(ఎం) భగత్‌సింగ్ నగర్ శాఖ మహాసభలు నిర్వహించారు. ముందుగా పార్టీ జెండాను పార్టీ సీనియర్ నాయకులు బండి దత్తాత్రి ఆవిష్కరించారు. అనంతరం శాఖ మహాసభల్లో పార్టీ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్, పార్టీ సీనియర్ నాయకులు బండి దత్తాత్రి మాట్లాడుతూ సీపీఐ(ఎం) పోరాటాల ఫలితంగా భగత్‌సింగ్ నగర్ ఏర్పడిందని గుర్తుచేశారు. భగత్‌సింగ్ నగర్‌లో నివసిస్తున్న వారందరూ పేదలు, అసంఘటిత రంగ కార్మికులే అన్నారు. వార్డుల్లో నాళీలు, రోడ్లు, మరుగుదొడ్లు లాంటి మౌలిక సదుపాయాలు లేవన్నారు. ఓట్లు వేసుకొని గెలిచిన నాయకులు తిరిగి వార్డు వైపు కన్నెత్తి చూడటం లేదని విమర్శించారు. వార్డులో బీజేపీ, ఎంఐఎం పార్టీలు మతరాజకీయాలు చేస్తూ ఐక్యంగా ఉన్న ప్రజలను చీల్చే కుట్రలు చేస్తున్నాయని మండిపడ్డారు. ఈ రెండు మతోన్మాద పార్టీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఆర్.మంజుల, శాఖ కార్యదర్శి అన్నమొల్ల పోసాని, నాయకులు ప్రభు, రేణుక, శయబాయి, ఉస్మాన్ పాల్గొన్నారు.

కురిసిన వర్షం.. మురిసిన రైతు..



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

మండలంలో సోమవారం రాత్రి నుంచి కురిసిన మోస్తారు వర్షం వల్ల రైతన్న మురిశాడు. జూలై ఆగస్టు నెలలో భారీగా వర్షాలు కురిశాయి. గత పదిహేను రోజుల నుంచి ఒక వైపు ఉక్క పోత మరో వైపు వర్షం కురువక పోవడంతో రైతన్న వర్షం కోసం ఆకాశం వైపు వెయ్యి కండ్లతో ఎదురు చూస్తుండగా, ఈ రోజు కురిసిన వర్షంతో పత్తి, కందితో పాటు ఇతర కూరగాయలు, సాగుచేస్తున్న రైతులకు ఊరటనిచ్చింది. కాత, పూత దశలో ఉన్న పత్తి పంటకు జీవం పోసినట్టు అయిందని, రైతుల ఆశలు చిగురించాయి. ఈ వర్షంతో పంటలకు ఎరువులు పోయించడంలో రైతన్న బిజీ అయ్యాడు. దీంతో అటు ఎరువుల వ్యాపారులకు సైతం కొనుగోలు దారులతో వారి దుకాణాలు కిటకిట లాడాయి.

జైనూర్ ఘటనపై విచారణ జరపాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జైనూర్ ఘటనపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయించాలని జనజాతి సురక్ష మంచ్ ప్రాంత సంయోజక్ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం నేషనల్ కమిషన్ షెడ్యూల్ ట్రైబల్ చైర్మెన్ అంతర్ సింగ్ ఆర్య, సభ్యులు హుస్సేన్ నాయక్‌ను ఢిల్లీలో కలిసి వినతిపత్రం అందజేశారు. బాధితురాలికి న్యాయం చేయాలని, నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జనజాతి సురక్ష మంచ్ ప్రాంత సంయోజక్ కాసేట్టి లక్ష్మణ్, జిల్లా సంయోజ నైతం శంకర్, తొడసం అజయ్ పాల్గొన్నారు.

ఇంటర్ ప్రవేశాలకు గడువు పొడిగింపు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఇంటర్ ప్రథమ సంవత్సర ప్రవేశాల గడువును ఈ నెల 30వ తేదీ వరకు పొడిగించినట్లు ఆదిలాబాద్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సి.రవీందర్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో ఉచితంగా ప్రవేశం పొందవచ్చని పేర్కొన్నారు. ప్రయివేటు కళాశాలలో రూ.500 ప్రవేశ రుసుం చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఇప్పటివరకు ప్రవేశం పొందని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

29న జిల్లాస్థాయి చెస్ ఎంపిక పోటీలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అండర్-15 బాలబాలికల జిల్లాస్థాయి చదరంగం ఎంపిక పోటీలను ఈనెల 29న నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజింగ్ సెక్రటరీ నన్నపు స్వామి, కన్వీనర్ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ఉదయం 10 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. 1జనవరి 2009 తర్వాత జన్మించిన బాల బాలికలు ఈ ఎంపిక పోటీల్లో పాల్గొనేందుకు అర్హులని పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాలోని ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, ఆదిలాబాద్‌కు చెందిన బాలబాలికలు పోటీలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. ఆసక్తిగల బాల బాలికలు ఈనెల 28వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనే బాలబాలికలు తమ సొంత చెస్ బోర్డ్‌తో పాటుగా వయసు ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా వెంట తీసుకురావాలని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 9848736476, 6281966588 నెంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

తాగునీటి సమస్య తీర్చారు..

నవతెలంగాణ-ఖానాపూర్

ఖానాపూర్ పట్టణంలోని నాలుగో వార్డులో తాగునీటి సమస్యను తీర్చడానికి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మంగళవారం నూతన బోర్‌వెల్‌ను వేసి, ప్రజల దాహార్తిని తీర్చారు. ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఖానాపూర్ మున్సిపల్ చైర్మెన్ రాజుర సత్యం సహకారంతో మున్సిపాలిటీ నిధులను మంజూరు చేశారు. నూతన బోరు బిగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్, నాయకులు సంతోష్ ఉన్నారు.

కాంగ్రెస్ పరిపాలనపై అసహనంలో ప్రజలు

- ఎమ్మెల్యే అనిల్ జాదవ్



నవతెలంగాణ-తలమడుగు

కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనపై ప్రజలు అసహనంలో ఉన్నారని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. మంగళవారం మండలంలోని సుంకిడి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొద్ది నెలలకే ప్రజలు పరిపాలనపై అసహనం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు మాయమాటలు చెప్పి మోసం చేశారని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు రుణమాఫీ, ఎకరానికి రూ.15వేలు, రూ.4వేల పింఛన్, గృహలక్ష్మి, పెండ్లికి తులం బంగారంతో పాటు కౌలు రైతులను ఆదుకుంటామని సీఎం ఏం చేయాలో తోచని స్థితిలో ఉన్నారని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు రైతులకు, ప్రజలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేశారని, ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత బీఆర్ఎస్ పాలనలో రైతుల ఆత్మహత్యలు చాలా తక్కువని కాంగ్రెస్ ప్రభుత్వం అమల్లోకి రాగానే ఆత్మహత్యలకు పాల్పడ్డారని తెలిపారు. జాబ్ క్యాలెండర్ అంటూ నిరుద్యోగ యువతను పూర్తిగా మోసం చేశారని తెలిపారు. ఒక ఉద్యోగం కూడా ఇవ్వలేదని కాంగ్రెస్ పరిపాలనపై మండిపడ్డారు. రెండు లక్షల ఉద్యోగాలను ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. పదో తరగతి నుంచి పీజీ వరకు నిరుద్యోగ భృతి కల్పిస్తామన్న ప్రభుత్వం మాయ మాటలతో కాలం వెళ్లదీస్తుందని తెలిపారు. సుంకిడి మార్కెట్ కమిటీకి బీఆర్ఎస్ ప్రభుత్వం భూమి కేటాయించినప్పటికీ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల మహారాష్ట్ర సరిహద్దు నుంచి వేలాది పత్తి వాహనాలు వస్తున్న విషయాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు విన్నవించినట్లు తెలిపారు. వెంటనే వ్యవసాయ మార్కెట్‌ను నిర్మాణం చేపట్టి రైతుల ను ఆదుకునే విధంగా వ్యవసాయశాఖ చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, మండల కన్వీనర్ తోట వెంకటేష్, బోథ్ నియోజకవర్గ అధికార ప్రతినిధి కిరణ్ కుమార్, నాయకులు కేదరేశ్వర్‌రెడ్డి, తిరుమల్‌గౌడ్, అబ్దుల్లా, ప్రకాష్, ఆశన్న యాదవ్, మాజీ ఎంపీటీసీ చంటి, శ్రీనివాస్, అభిరాంరెడ్డి, మహేష్, దేవరావు, వామన్, కిషన్, గజానంద్, నర్సింగ్ పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సేవా పథకం దినోత్సవం



నవతెలంగాణ-నార్నూర్

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం జాతీయ సేవా పథకం దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్‌లను ఉద్యేశించి కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కాంబ్లె బాలాజీ మాట్లాడారు. భారత ప్రభుత్వం 1969 సెప్టెంబర్ 24న ప్రారంభించబడిన జాతీయ సేవా పథకం దినోత్సవాన్ని 55 ఏండ్లు అయిందన్నారు. దీని ముఖ్య ఉద్యేశం విద్యార్థులు చదువుతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలన్నారు. భావి భారతాన్ని నిర్ణయించాల్సింది విద్యార్థులే అన్నారు. విద్యాభ్యాసానికి ఆటంకం కలగకుండా సంఘం సేవా చేయడం ఎన్ఎస్ఎస్ వాలంటీర్ ముఖ్యకర్తవ్యంగా భావించాలన్నారు. వాలంటీర్ నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుని ఒక ఆయుధం లేని సైనికుల్లాగా కాలేజ్ అండ్ విలేజ్, నాలెడ్జ్ అండ్ యాక్షన్ అనే లక్ష్యంతో పని చేయాలని అన్నారు. అవసరాలను సమాజ సమస్యలు గుర్తించి సమస్య పరిష్కారంలో తమవంతు పాత్ర పోషించాలన్నారు. సమాజానికి గుర్తింపు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో కళాశాల సీనియర్ అధ్యాపకులు ఉదయ్ కుమార్, అధ్యాపకులు వెంకట రమణ, నరేష్, సుజాత, డి సుజాత, పుష్పా, గజానంద్, కృష్ణవేణి, రుక్మిణి ఉన్నారు.

ఉట్నూర్ : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ డేను ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎన్ఎస్ఎస్ ప్రాముఖ్యత, లక్ష్యాలు, సేవా దృక్పథాలు గురించి, స్వామి వివేకానంద గొప్పతనాన్ని, సమాజంలో విలువల గురించి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ చేరాల లక్ష్మణ్ విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ఎన్ఎస్-ఎస్‌లో వారి అనుభవాలను చెప్పారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాస్, సువర్ణ, శ్రీలత, గణేష్, సుజాత, తిరుపతి, సవిన్, శివప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌టౌన్ : పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కామర్స్ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ముందుగా కళాశాలలో పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ డాక్టర్ అతిక్ బేగం అధ్యక్షత వహించి మాట్లాడారు. ప్రతి విద్యార్థి దేశానికి సేవ చేయాలని అన్నారు. నేటి యువత రేపటి తరానికి బంగారు బాటలు వేయాలని అన్నారు. అలాగే ప్లాస్టిక్ రహిత సమాజాన్ని తీర్చిదిద్దాలని, పర్యావరణాన్ని రక్షించాలని సూచించారు. అనంతరం ఇటీవల కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు యాకూబ్ అలీ, పృథ్వీరాజ్, అధ్యాపక సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేరడిగొండ : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం జాతీయ సేవా పథకం దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం అధికారి స్వామి, కళాశాల ప్రిన్సిపల్ షబానా తరన్నం పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం ఆఫీసర్ స్వామి మాట్లాడుతూ యువకులు దేశ సేవలో ముందుండాలని, చదువుతో పాటు సంస్కారం కూడా నేర్చుకోవాలని అన్నారు. ఈ సేవాపథకం విద్యార్థులకు మంచి నడవడి నేర్పుతుందని, దీనివల్ల సేవా గుణం అలవడుతుందని అన్నారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ పథకం నా కోసం కాదు నీకోసం అన్న స్లోగన్‌తో మొదలుపెట్టి సేవ చేయడానికి విద్యార్థులు ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులకు అన్ని రకాల రుణాలు అందిస్తాం

- డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి



నవతెలంగాణ-తాంసి

రైతులకు అన్ని రకాల రుణాలను అందించడమే లక్ష్యంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ముందుకు వెళుతుందని డీసీసీబీ చైర్మెన్ అడ్డి బోజారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సహకార సంఘం సర్వసభ్య సమావేశం చైర్మెన్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి సంబంధించిన ఎజెండాను సీఈఓ కేశవ్ చదివి వినిపించారు. సహకార సంఘం ద్వారా జొన్నలు, కందుల కొనుగోళ్లు, ఎరువులు, విత్తనాల విక్రయాలకు సంబంధించిన వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ మూడు ఎకరాల వరకు పట్టా భూమి కలిగిన ప్రతి రైతుకు ట్రాక్టర్లు ఇండ్ల నిర్మాణానికి రుణాలు అందించడంతో పాటు విదేశాలకు వెళ్లి చదువుకొనే విద్యార్థులకు రూ.20లక్షల వరకు రుణాలు అందించడం మహిళా సంఘాలకు ఎస్‌హెచ్‌జీ రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లా సహకార కర్షక మిత్ర మాడ్గేజ్ లోన్లు ఎకరాకు రెండు లక్షలు ఇవ్వడం ధనహర్ష డిపాజిట్ చేసిన వారికి డిపాజిట్ చేసిన డబ్బులకు రెట్టింపు ఇవ్వడం జరుగుతుందన్నారు. రుణమాఫీ కానీ రైతులు ఆధైర్య పడొద్దని మిగతా రైతులకు కూడా త్వరలో రుణమాఫీ కోసం వ్యవసాయ శాఖ మంత్రిని కలవడం జరిగిందన్నారు. నవంబర్ నెలలో రైతు భరోసా డబ్బులు కూడా రైతు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని అన్నారు. రైతులు ప్రయివేటు వ్యక్తుల దగ్గర అధిక వడ్డీలకు రుణాలు తీసుకొని అప్పుల పాలు కావద్దని సహకార బ్యాంకులోని రుణాలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మెన్ ధనుంజయ్, సభ్యులు రమేష్, చంద్రయ్య, కార్యాలయ సిబ్బంది సుధాకర్, సిద్దార్థరెడ్డి, ఇంతియాజ్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ-నార్నూర్

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ రాంబాబు, జితేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఎంపల్లి గ్రామపంచాయితీలో వైద్యశిబిరం నిర్వహించారు. గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరంలో 50 మందికి వైద్య పరీక్షలు చేశారు. జ్వరం ఉన్న వారికి రక్త నమూనా పరీక్షలు చేసి ఉచిత మందులు పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించి, ప్రతి మంగళవారం, శుక్రవారం గ్రామంలో డ్రైడే నిర్వహించుకోవాలని సూచించారు. పరిసరాలను పరిశీలించి, ఇంటి పరిసరాల్లో ఉన్న నీటి నిల్వ, డ్రమ్ము, టైరులో ఉన్న నిల్వ నీటిని పారబోయించారు. వైద్య శిబిరంలో హెచ్‌ఈఓ తులసిదాస్, హెల్త్ సూపర్‌వైజర్ చౌహన్ చరణ్‌దాస్, వైద్య సిబ్బంది శ్యామక, గోకుల్ ఆశా కార్యకర్తలు రాథోడ్ వందన, లేతూబాయి, గ్రామ పటేల్ బాపూరావ్, రాములు నాయక్ ఉన్నారు.

పింఛన్ డబ్బులు సకాలంలో ఇవ్వాలి

నవతెలంగాణ-ఖానాపూర్‌టౌన్

ప్రభుత్వం ఇస్తున్న ఆసర పింఛన్ డబ్బులను ప్రతి నెల సకాలంలో పంపిణీ చేయాలని, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎల్ఆర్ ఉపాలి అన్నారు. మంగళవారం ఆయన స్థానిక తాపీ మేస్త్రీ సంఘ భవనంలో జరిగిన కార్మికుల సమావేశంలో మాట్లాడారు. వృద్ధులు, వితంతువులు, వికాలాంగులు, ఒంటరి మహిళలకు ప్రతి నెల 5వ తేదీ లోగా పింఛన్ డబ్బులు ఇస్తామని, ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. 24 తేదీ దాటినా పింఛన్ డబ్బులు రాకపోవడంతో లబ్ధిదారులు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. దసరా పండుగ దగ్గర పడుతున్నా పింఛన్ డబ్బులు రాకపోవడంతో నిరుపేదలు బయట అప్పుల కోసం వెతుకుతున్నారని తెలిపారు. లబ్ధిదారులకు రూ.2016 ఇవ్వాల్సిన డబ్బుల నుంచి పలువురు పోస్టల్ సిబ్బంది రూ.16 అక్రమంగా కాజేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రతి నెల 5 తేదీ లోగా లబ్ధి దారులకు పంపిణీ చేసి, ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

గ్రంథాలయం ఏర్పాటు అభినందనీయం

- ఎమ్మెల్యే అనిల్ జాదవ్



నవతెలంగాణ-తాంసి

గ్రామస్తుల సహకారం యువత పట్టుదలతో గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. మంగళవారం మండలంలోని కప్పర్ల గ్రామంలో గ్రామస్తుల సాకారంతో యువజన సంఘం సభ్యుల సహకారం ఐక్యతతో నూతనంగా ఏర్పాటు చేసుకున్న గ్రంథాలయాన్ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చదువుపై శ్రద్ధ వహించి, ఉద్యోగ సాధన, పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమవుతుందని అన్నారు. ఎవరో చేస్తారని ఎదురు చూడకుండా గ్రామస్తులందరూ యువజన సంఘం సభ్యులు ఐక్యంగా ఉంటూ గ్రంథాలయం ఏర్పాటు చేసుకోవడం కప్పర్ల యువత ఇతర గ్రామాల యువకులకు ఆదర్శంగా నిలుస్తారని అన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యేను యువజన సంఘం సభ్యులతో పాటు గ్రామస్తులు పూలమాలలు శాలువాతో సన్మానించారు. అనంతరం పొన్నారి ప్రభుత్వ పాఠశాలను పరిశీలించారు. కార్యక్రమంలో గ్రామస్తులు మహేందర్, సంతోష్, సదానందం, నారాయణ, నాయకులు వినోద్‌రెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలలో గిరి పోషణ



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాల బాలికల్లో మంగళవారం గిరిపోషణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలకు రక్త హీనతతో పాటు వివిధ రకాల రక్త నమూనాలను సేకరించారు. ఈ పరీక్షలను బట్టి విద్యార్థినులకు కావాల్సిన పోషకాహారంతో పాటు మందులను అందచేయ బడుతుందని వైద్యురాలు తెలిపారు. విద్యార్థినులకు నిర్వహించిన ఆరోగ్య పరీక్షలను ఆన్‌లైన్ క్రోడికరించి, వారికి నెలనెల సరిపడ మందులను అందజేస్తామన్నారు. దీంతో పాటు విద్యార్థినులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం జయ, జ్యోతిక, వైష్ణవి, తిరుమల, ఎంఎల్‌హెచ్‌పీ పూజిత పాల్గొన్నారు.

స్మైల్ సొసైటీ సేవలు అభినందనీయం


- రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

స్మైల్ సొసైటీ ద్వారా సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ అన్నారు. మంగళవారం స్మైల్ సొసైటీ అధ్యక్షుడు కేమ శ్రీకాంత్ జన్మదినాన్ని పురస్కరించుకుని రిమ్స్ బ్లడ్ బ్యాంక్‌లో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దాదాపు 30 మంది యువకులు రక్తదానం చేయగా, వారిని రిమ్స్ డైరెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం రోగి సహాయకులకు అన్నదానం చేయడం హర్షణీయమన్నారు. అదేవిధంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తూ, యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. మరోవైపు కళావతి బ్లడ్ బ్యాంక్ సెంటర్‌లో సొసైటీ సభ్యులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధులు మహమ్మద్ రఫీ, సాయిగౌడ్, కిరణ్, విశాల్, సురేష్, రామకృష్ణ, రాజు, రాకేష్, శశికాంత్, రాహుల్, రాధాకృష్ణ, మోతీలాల్ పాల్గొన్నారు.

హమాలీలందరికీ పని కల్పించాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లాలో ఈనెల 25 నుంచి ప్రారంభం కానున్న సోయ కొనుగోలు కేంద్రాల్లో హమాలీలందరికి పని కల్పించాలని క్రాంతికారి హమలి సొసైటీ డైరెక్టర్ ఎల్లుల సంతోష్ అధికారులను కోరారు. మంగళవారం అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, మార్కెట్ కమిటీ ఏడీ శ్రీనివాస్‌లను వేర్వేరుగా కలిసి వినతిపత్రం అందించారు. అన్ని మండల కేంద్రాలోని కొనుగోలు కేంద్రాల్లో ఇదే వృత్తిపై ఆధారపడిన సొసైటీ సభ్యులకు తొలిప్రాధాన్యం కల్పించాలని కోరారు.

నవతెలంగాణ
కుమురంభీం ఆసిఫాబాద్
బుధవారం | సెప్టెంబర్ 25, 2024 | www.navatelangana.com

సోమిని ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరం

నవతెలంగాణ-బెజ్జూర్



మండలం సోమిని ఆశ్రమ పాఠశాలలో మంగళవారం పెంచికల్‌పేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. వివిధ సమస్యలతో బాధపడుతున్న 130 విద్యార్థులకు రక్త పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వర్ష కాలంలో విద్యార్థులు పరిసరాలతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని వైద్యులు సూచించారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ సతీష్, సీహెచ్ఓ అనర్థి హల్దర్, ల్యాబ్ టెక్నీషియన్ నాగరాజు, ఫార్మాసిస్ట్ రమేష్, హెల్త్ అసిస్టెంట్ ధర్మారావు, ఏఎన్ఎం మేరా లక్ష్మి సునీత, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పంద్రం బిక్షమయ్య, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

మహిళపై దాడి చేసిన ఐదుగురిపై కేసు నమోదు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

మహిళపై దాడి చేసిన ఐదుగురిపై కేసు నమోదు చేసినట్టు టౌన్ సీఐ తుత్తూరు శంకరయ్య తెలిపారు. పట్టణంలోని ఆదర్శనగర్‌కు చెందిన రీమా యాదవ్ అనే మహిళకు సంబంధించిన వ్యక్తిగత వీడియోను పురుషోత్తం అనే వ్యక్తి తన మొబైల్‌లో ఉంచుకున్నాడని తెలిసిన సదరు మహిళ అతని షాపు వద్దకు వెళ్లి పురుషోత్తంను వీడియోను తొలగించాలని కోరింది. అతను డిలీట్ చేస్తానని చెప్పాడు. కానీ నాలుగు రోజుల తర్వాత కూడా అట్టి విడియోను డిలీట్ చేయలేదని తెలుసుకున్న ఆమె తన భర్త సంతోష్‌తో కలిసి అతని షాపు వద్దకు వెళ్ళి వీడియోని డిలీట్ చేయమని విజ్ఞప్తి చేసింది. ఇరువురి మధ్య వాగ్వాదం పెరగడంతో పురుషోత్తం, నాయకపు శివ గౌడ్, నవీన్ గౌడ్, భరత్, అవినాష్‌లు కలిసి రీమా యాదవ్, ఆమె భర్త సంతోష్‌పై దాడి చేశారు. టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాగజ్‌నగర్ డీఎస్పీ రామానుజన్ ఆదేశాల మేరకు టౌన్ సీఐ కేసును ధర్యాప్తు చేసి ఐదుగురిపై కేసు నమోదు చేశారు. మహిళ ప్రయివేట్ వీడియోను సోషల్ మీడియాలో వైరల్ చేసిన శైలజ అనే మహిళతో పాటు తూదూరు ఈశ్వర్ అనే వ్యక్తిపై కూడా కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ వెల్లడించారు.

నీటి వృథా అరికట్టి రక్షించుకోవాలి

- జలశక్తి అభియాన్ కేంద్ర నోడల్ అధికారి పి.కృష్ణకుమార్



అధికారులతో మాట్లాడుతున్న జలశక్తి అభియాన్ కేంద్ర నోడల్ అధికారి కృష్ణ కుమార్, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ప్రతి వర్షపు చినుకు విలువైనదని, దానిని రక్షించుకోవాలని కేంద్ర ప్రభుత్వ జల శక్తి అభియాన్ సెంట్రల్ నోడల్ అధికారి పి. కృష్ణ కుమార్ అన్నారు. కలెక్టర్, జల శక్తి అభియాన్ చైర్మన్ వెంకటేష్ ధోత్రే, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, టెక్నికల్ అధికారి వెంకటగిరితో కలిసి జల శక్తి అభియాన్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నీటి రక్షణపై తగు చర్యలు తీసుకోవాలని, ప్రతి వర్షపు నీటి బొట్టును రక్షించి భూగర్భ జల మట్టాన్ని పెంచే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి వర్షపు చినుకు భూమిలో ఇంకిపోయేలా చర్యలు తీసుకోవాలని, చెక్ డ్యాములు, కుంటల నిర్మాణం, కమ్యూనిటీ సోక్ పీట్స్, ఇంకుడు గుంతల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే మాట్లాడుతూ జిల్లాలో భూగర్భ జలమట్టాన్ని పెంచేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చెక్ డ్యామ్‌ల నిర్మాణాలు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రైతుల వ్యవసాయ చేను, ప్రభుత్వ భూములలో చిన్న కుంటల నిర్మాణం, ప్రతి ప్రభుత్వ కార్యాలయాలలో కమ్యూనిటీ సోక్ పీట్ల నిర్మాణం పనులు చేపట్టడం ద్వారా భూగర్భ నీటిమట్టాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో లక్ష 23 వేల జాబ్ కార్డులున్నాయని, వర్షపు నీటిని వాటర్ హార్వెస్టింగ్, వాటర్ కన్జర్వేషన్‌కు 2,713 పనులను ప్రారంభించి 2,134 పనులను పూర్తి చేశామన్నారు. పాఠశాలలు, కళాశాలలలో వర్షపు నీటి రక్షణపై అవగాహన కార్యక్రమాలు, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వర్షపు నీటి రక్షణ అంశాలపై వివరించారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాం, జిల్లా పంచాయతీ అధికారం బిక్షపతి, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారాం, మిషన్ భగీరథ ఈఈ వెంకటపతి, నీటిపారుదల శాఖ ఈఈ గుణవంత రావు, ప్రభాకర్, ఉద్యానవన శాఖ అధికారి వెంకటేశ్వర్, విద్య, అటవీ శాఖ అధికారులు, జిల్లా వాటర్ షెడ్ ప్రాజెక్టు అధికారి కె.ఆంజనేయులు అధికారులు పాల్గొన్నారు.

శత శాతం అక్షరాస్యతకై ప్రయత్నం చేయాలి

జిల్లాలో 100 శాతం అక్షరాస్యత సాధించే దిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారితో కలిసి రాష్ట్ర ప్రభుత్వం, వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన నవభారత అక్షరాస్యత కార్యక్రమంలో భాగంగా 100 శాతం అక్షరాస్యత సాధనపై అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవభారత అక్షరాస్యత కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 100 శాతం అక్షరాస్యత సాధించే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. నిరక్షరాస్యులను గుర్తించే కార్యక్రమంలో భాగంగా వాలంటీర్లను నియమించుకోవాలని, డిగ్రీ విద్యార్థులను వాలంటీర్లుగా నియమించి నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని తెలిపారు. మహిళా సంఘాలలోని నిరక్షరాస్యలను గుర్తించి విద్యా బోధన చేసే విధంగా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు కృషి చేయాలని తెలిపారు. అంగన్‌వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు, సహాయకులు తమ పరిధిలోని నిరక్షరాస్యులను గుర్తించి వారి వివరాలు నమోదు చేయాలని, గ్రామాలు, మున్సిపాలిటీలను నిరక్షరాస్యులను గుర్తించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దే విధంగా సెర్ప్, మెప్మా సిబ్బంది కృషి చేయాలని, గ్రామస్థాయిలో వాలంటీర్లను గుర్తించి వారి ద్వారా మ్యాచింగ్-బ్యాచింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి జిల్లా విద్యాధికారి ఉదయ్ బాబు, డీఐఈఓ కళ్యాణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాం, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, లైజనింగ్ అధికారి వంగర నాగరాజు, సైన్స్ అధికారి కటకం మధుకర్ పాల్గొన్నారు.



అక్షరాస్యత సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

ఇంటింటా ఓటర్ జాబితా పకడ్బందీగా చేపట్టాలి

ఇంటింటా ఓటరు జాబితా ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎలక్టోరల్ అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఇతర అదనపు ఎన్నికల అధికారులతో కలిసి అన్ని జిల్లాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ ఆర్డీఓ లోకేశ్వర్ రావుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల చివరిలోగా జిల్లాలోని ఆసిఫాబాద్, సిర్పూర్ నియోజకవర్గాల్లోని ఓటరు జాబితా బూత్ స్థాయి అధికారుల సమన్వయంతో ఇంటింటా సర్వే ప్రక్రియ పూర్తి చేసే విధంగా చర్యలకు తీసుకుంటామని తెలిపారు. ఈ సర్వేలో భాగంగా తాళం వేసి ఉన్న ఇంటికి బూత్ స్థాయి అధికారులు రెండోసారి వెళ్లి సర్వే చేసే విధంగా పర్యవేక్షిస్తారని తెలిపారు. పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్, నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, చిరునామా, ప్రదేశాల మార్పుపై భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి మధుకర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

బెల్టు షాపులు ఎత్తివేయాలి

- రాస్తారోకో నిర్వహించిన కోసిని గ్రామస్తులు



నవతెలంగాణ-కాగజ్‌నగర్

బెల్ట్ షాపులు ఎత్తివేయాలని కాగజ్‌నగర్ మండలంలోని కోసిని గ్రామ మహిళలు సిర్పూర్ ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టారు. రోడ్డుపై బైఠాయించి బెల్ట్ షాపులను తొలగించాలని నినాదాలు చేశారు. గ్రామాలలో పుట్టగొడుల్లా వెలుస్తున్న మద్యం బెల్ట్ షాపులు ప్రభుత్వం తొలగించాలని మహిళలు డిమాండ్ చేశారు. పెద్దలు, యువకులు మద్యానికి బానిసలుగా మారుతున్నరని, కుటుంబంలో తరచు గొడవలకు దారి తీస్తుందని తెలిపారు. కూలీనాలి పనిచేసిన డబ్బులతో రోజు తాగి వస్తున్నారన్నారు. కొందరు బెల్ట్ షాపుల నిర్వహకులు డబ్బులు లేకపోతే పట్టా పాస్ బుక్‌లు పెట్టుకోని మందు ఇస్తున్నరని మహిళలు అన్నారు. విషయం తెలుసుకున్న రూరల్ ఎస్సై మహేందర్ సంఘటన స్థలానికి చేరుకొని అక్కడున్న పరిస్థితిని సమీక్షించి మహిళలకు హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు.

బాలికలు, మహిళల జోలికి వెళ్లొద్దు

- డీఎస్పీ రామానుజం
- ఫోక్సో కేసు వివరాల వెల్లడి



నవతెలంగాణ-కౌటాల

బాలికలు, మహిళల జోలికి వెళ్లే చట్ట పరంగా కఠిన శిక్షలున్నాయని డీఎస్పీ రామానుజం అన్నారు. మంగళశారం చింతలమానేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో బాలికను వేధించిన వ్యక్తిపై ఫోక్సో చట్టం క్రింద కేసు నమోదు చేశారు. కేసు వివరాలను స్థానిక పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. చింతలమానేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని డబ్బా గ్రామానికి చెందిన లంబోటి వెంకటేష్ బాలికను పాఠశాలకు వెళ్తున్న సమయంలో ఫోటోలు తీసి వాటిని చూపిస్తూ ఆమెను బెదిరిస్తూ శారీరకంగా మానసికంగా లైంగిక వేధింపులకు గురిచేశాడు. ఈ విషయాన్ని సదరు బాలిక తల్లిదండ్రులు వెంకటేష్‌ను నిలదీశారు. రాడుతో వెంకటేష్ బాలిక తండ్రికి కొట్టాడు. అతని కుటుంబ సభ్యులు నాన్నయ్య, శారద, మీనా, సురేష్, మానస బాలిక తల్లదండ్రులపై దాడి చేశారు. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు లంబోటి వెంకటేష్‌పై ఫోక్సు చట్టం ప్రకారం, బాలిక తల్లిదండ్రులపై దాడి చేసిన కేసులో లంబోటి వెంకటేష్, లంబోటి నానయ్య, లంబోటి శారద, గుర్లె మీనా, గుర్లే సురేష్, లంబోటి మానసపైన కేసు నమోదు చేశారు. ఈ కేసులో నిందితుని అరెస్టు చేసి కోర్టుకు పంచామని డీఎస్పీ తెలిపారు. బాలికల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించిన వారిని వేధించిన, మహిళల పట్ల చెడుగా ప్రవర్తించిన వారిపై ప్రత్యేక చట్టాల కింద కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామన్నారు. మహిళలు వారిపై జరుగుతున్న నేరాల గురించి నిర్భయంగా ఫిర్యాదు చేయాలని కోరారు. ఆయన వెంట కౌటాల చింతలమానేపల్లి ఎస్సైలు మధూకర్, నరేష్ ఉన్నారు.

అర్థ శతాబ్ది స్వర్ణోత్సవ సభ విజయవంతం చేయాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

పీడీఎస్‌యూ అర్థ శతాబ్ది స్వర్ణోత్సవ సభను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి, పూర్వ జిల్లా నాయకులు వేణు అన్నారు. జిల్లా కేంద్రంలోని మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో పీడీఎస్‌యూ లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడచిన 50 సంవత్సరాలలో విద్యార్థుల సమస్యలపై పోరాటం చేసి ఎన్నో విజయాలు సాధించామన్నారు. ఎంతోమంది సంఘం అభివృద్ధి కోసం త్యాగాలు చేశారని వారందరి త్యాగాలను గుర్తు చేసుకుంటూ అక్టోబర్ 24న ఉస్మానియా యూనివర్సిటీలోని ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించే సర్వోత్సవ సభకు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ పూర్వ విద్యార్థి ప్రశాంత్, ప్రస్తుత జిల్లా నాయకులు జాడి విలాస్, హరిశ్చంద్ర ప్రసాద్, ముంజం సాయి కుమార్, అంజలి, అశ్విని, సునీత, కవిత, సందీప్, చరణ్, అంజన్న, మహేష్ పాల్గొన్నారు.

పాఠశాలలో స్వచ్ఛత ప్రతిజ్ఞ

నవతెలంగాణ-కాగజ్‌నగర్

స్వచ్ఛతాపై స్వచ్ఛ బడిలో మున్సిపల్ కమిషనర్ అంజయ్య ఆదేశాల మేరకు స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు తమ పరిసరాలతో పాటు పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. పరిశుభ్రతలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని వక్తలు అన్నారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎం.శంకర్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ప్రణీల్ కుమార్, పునర్ణవ సోషల్ ఫౌండేషన్ ప్రతినిధి బోర్లకుంట అశోక్, ప్రధాన ఉపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఎడ్ల బండిపై వెళ్లి.. సమస్యలు తెలుసుకొని

- వసతి గృహ విద్యార్థులకు మెరుగైన విద్యనందించండి
- ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా



ఎడ్లబండిపై వెళ్లి ఆశ్రమ పాఠశాలకు వెళ్తున్న ఐటీడీఏ పీఓ

నవతెలంగాణ-వాంకిడి

ఆశ్రమ పాఠశాలల విద్యార్థుల సమస్యలను తెలుసుకునేందుకు ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తా ఎడ్ల బండి ఎక్కి వెళ్లారు. మండలంలోని వెల్గి గ్రామంలోని ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేశారు. గ్రామానికి వెళ్లడానికి సరైన రోడ్డు మార్గం లేకపోవడంతో ఆమె ఎండ్లబండిపై వాగులు దాటుకుంటూ చేరుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న విద్య, వైద్యం, భోజనంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల హాజరు, స్టాక్ రిజిస్టార్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రతిరోజూ మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలన్నారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలన్నారు. నిత్యం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ప్రతిరోజు వంటగది, స్టోర్ గది, తాగునీరు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు భోదించారు. సబ్జెక్టుల వారీగా ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఔషధాల రిజిస్టార్ ను పరిశీలించి మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. రోడ్డు, వంతెన పనులను వెంటనే ప్రారంభించాలని డిప్యూటీ ఇంజనీర్ అధికారికి ఆదేశించారు. పాఠశాలకు జీసీసీ నుండి పాలు, రాగిమల్ట్, గుడ్లు, అరటిపండ్లు కొన్నిరోజులుగా సరఫరా చేయనందుకు జీసీసీ మేనేజర్ బొజ్యా నాయక్‌కు షో కాస్ నోటీస్ జారీ చేశారు. 24 గంటల సమయంలో సమాధానం ఇవ్వకుంటే తదుపరి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వర్షాల నేపథ్యంలో దోమల వలన వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా, వసతి గృహ పరిసరాలలో వర్షపు నీరు నిలువకుండా చూడాలని సూచించారు. ఆమె వెంట హెచ్ఎం, ఉపాధ్యాయులున్నారు.

రాహుల్ గాంధీ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

అమెరికా పర్యటనలో ఉన్న కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ ఎస్సీ రిజర్వేషన్ తొలగిస్తామని చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని, లేని పక్షంలో మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర స్పోక్స్ సభ్యుడు అజయ్ కుమార్ హెచ్చరించారు. జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన జిల్లా కేంద్రంలోని మాజీ జెడ్పీటీసీ అరిగెల నాగేశ్వరరావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 17 నుంచి భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రజలతో మమేకమై సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రతి వార్డులో 200 మంది పైగా స్వచ్ఛందంగా సభ్యత నమోదు చేసేందుకు లక్ష్యం పెట్టుకున్నట్టు తెలిపారు. అమెరికా పర్యటనలో ఉన్న రాహుల్ గాంధీ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ వచ్చినప్పుడు ఎస్సీ రిజర్వేషన్లను తొలగిస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని ఆరోపించారు. దీనిని తాము ఖండిస్తున్నామని, ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ల ద్రోహి కాంగ్రెస్ పార్టీయేనని దుయ్యబట్టారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకపోగా కొత్తగా హైడ్రా పేరుతో ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. రాబోయే స్థానిక సంస్థల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తారన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ మల్లికార్జున్, మాజీ జడ్పీటీసీ సభ్యుడు అరిగేల నాగేశ్వరరావు, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు తిరుపతి, ప్రధాన కార్యదర్శి సూర్య ప్రకాష్, కార్యనిర్వాణ కార్యదర్శి పేంటు, పార్టీ మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అగ్నిపథ్‌ను యువత సద్వినియోగం చేసుకోవాలి



అభ్యర్థులకు ఎయిర్‌ఫోర్స్ బ్యాగులను అందిస్తున్న ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అధికారి సందీప్

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కేంద్ర ప్రభుత్వం 2022లో తీసుకువచ్చిన అగ్ని వీర్, అగ్నిపథ్ పథకాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అధికారి సందీప్ అన్నారు. హైదరాబాద్ బేగంపేట ఎయిర్‌ఫోర్స్ అకాడమీ ఆధ్వర్యంలో పట్టణంలోని పటేల్ గార్డెన్స్‌లో జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి రవికృష్ణ అధ్యక్షతన ఎయిర్ ఫోర్స్ పరీక్ష విధానంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనికి మరో అధికారి సుధీరతో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2022లో అగ్నిపత్ తీసుకువచ్చిందన్నారు. 17.5 సంవత్సరాల నుండి 21 సంవత్సరాలు నిండని యువతకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. గతంలో ఎయిర్ ఫోర్స్‌లో చేరే అవకాశం మహిళలకు ఉండేది కాదని ఈ కొత్త పథకంతో మహిళలు కూడా దీనిలో చేరవచ్చన్నారు. మూడు దశల్లో ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందని, నాలుగు సంవత్సరాల పనితీరు తర్వాత మెరుగైన పనితీరు కనపరిచిన వారిని 25 శాతం మందిని కొనసాగిస్తారన్నారు. 75 శాతం మందిని రూ. 12 లక్షలు చెల్లించి పంపిస్తారని వివరించారు. ఆ మొత్తం ఇతర వ్యాపారాలకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. జనవరి 25న హైదరాబాద్‌లో ర్యాలీ ఉంటుందని ఇంటర్మీడియట్ పూర్తయిన విద్యార్థులు దానిలో పాల్గొనాలన్నారు. ఇలాంటి అవకాశాలను వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ప్రకాష్, కళాశాల అధ్యాపకురాలు దివ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత

నవతెలంగాణ-రెబ్బెన

అక్రమంగా తరలిస్తున్న గోలేటి సీహెచ్‌పీ వద్ద మంగళవారం పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై చంద్రశేఖర్ వివరాల ప్రకారం... మండలంలోని గోలేటి సీహెచ్‌పీ వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్నారు. ఆసిఫాబాద్ వైపు నుండి బెల్లంపల్లి వైపు వెళ్తున్న ఎంహెచ్34 బీజడ్7330 నెంబర్ గల బోలేరో మాక్స్ పికప్ వాహనంలో ఎలాంటి అనుమతులు లేకుండా ఎనిమిది ఎద్దులను తరలిస్తున్నట్టు గుర్తించారు. డ్రైవర్ మెస్రం ప్రతిక్, క్లీనర్ ఎస్కే.ఆసిఫ్‌లను విచారించగా మహారాష్ట్రలోని గడ్‌చాందూర్‌కు చెందిన సులేమాన్ ఖాన్ అనే వ్యక్తికి సంబంధించిన ఎనిమిది ఎద్దులు గడ్‌చాందూర్ నుండి హైదరాబాద్ తరలిస్తునారని తెలిపారు. పట్టుబడిన ఎద్దులను కాగజ్‌నగర్ గోశాలకు తరలించి ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

జిల్లా విద్యాధికారిగా యాదయ్య

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా విద్యాధికారిగా మంచిర్యాల జిల్లా విద్యాధికారి యాదయ్యకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ రాష్ట్ర పాఠశాల సెక్రటరీ లింగయ్య ఉత్తర్వులు విడుదల చేశారు. ప్రస్తుతం విద్యాధికారిగా ఉన్న అశోక్ వ్యక్తిగత సెలవులపై వెళ్లడంతో మంచిర్యాల డీఈఓ యాదయ్యకు అదనపు బాధ్యతలు అప్పగించారు.

స్వచ్ఛ పక్వాడలో అగ్రస్థానంలో నిలపాలి

నవతెలంగాణ-రెబ్బెన

స్వచ్ఛ పక్వాడ(స్పెషల్ కంపియన్ 4.0)లో బెల్లంపల్లి ఏరియానీ సింగరేణిలో అగ్రస్థానంలో నిలపాలని ఎస్ఓ టే జీఎం రాజమల్లు అన్నారు. మంగళవారం బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి టౌన్‌షిప్‌లో గల కోదండ రామాలయ ఆవరణలో పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయం ముందున్న పిచ్చి మొక్కలు, చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ పక్వాడ స్పెషల్ కంపియన్ 4.0 కార్యక్రమాల ద్వారా పచ్చదనం పరిశుభ్రతలో బెల్లంపల్లి సింగరేణిలోని అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రతి ఉద్యోగి కృషి చేయాలన్నారు. ప్రతి ఉద్యోగి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ సారి జరిగే స్వచ్ఛ పక్వాడలో సింగరేణి వ్యాప్తంగా బెల్లంపల్లి ఏరియా అగ్రస్థానంలో వచ్చేల కృషి చేయాలన్నారు. దీని కోసం ఏరియాలోని ఆయా విభాగాల అధికారులు, కార్మికులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్ తిరుపతి, సివిల్ ఎస్ఈ భాష, సీనియర్ పర్సనల్ అధికారి ప్రశాంత్, ఎన్విరాన్మెంట్ అధికారి రమేష్, సివిల్ ఈఈ రాజేంద్రప్రసాద్, ఏఐటీయూసీ నాయకులు రాజేష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
బుధవారం | సెప్టెంబర్, 25 2024 | www.navatelangana.com

29న ఢిల్లీలో స్టాండర్డైజేషన్ కమిటీ సమావేశం

● రూ. లక్ష డిమాండ్‌తో సమావేశంలో పాల్గొననున్న కార్మిక సంఘాలు

నవతెలంగాణ-జైపూర్

బొగ్గు గని ఉద్యోగులకు ఆనవాయితిగా చెల్లించే వార్షిక బోనస్ (పీఎల్ఆర్) పర్ఫామెన్స్ లింక్డ్ రివార్డు) విషయమై ఈ నెల 29న ఢిల్లీలో స్టాండర్డైజేషన్ కమిటీ సమావేశం కాబోతుంది. అక్టోబర్ 1న సమావేశం ఉంటుందని ముందుగా అనుకున్నప్పటికీ కోలిండియా యాజమాన్యం ముందస్తుగా సమావేశం ఏర్పాటుకు నిర్ణయించింది..ఈ మేరకు స్టాండర్డైజేషన్ కమిటీ సభ్యులతో సంప్రదింపులు జరిపిన కోలిండియా యాజమాన్యం అక్టోబర్ 1 బదులుగా సెప్టెంబర్ 29న సమావేశం ఏర్పాటుకు నిర్ణయించినట్లు తెలిసింది. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా బొగ్గు గని ఉద్యోగులకు దీపావళి బోనస్‌గా చెల్లించే మొత్తం ఈ సమావేశంలో నిర్ణయించనున్నారు. ఈ ఏడాది బొగ్గు ఉద్యోగులకు దీపావళి బోనస్‌గా రూ.లక్ష చెల్లించాలన్న డిమాండ్‌తో కార్మిక సంఘాల నాయకులు సమావేశంలో డిమాండ్ చేసేందుకు సిద్ధమవుతున్నారు.

మహిళలకు బతుకమ్మ చీరల పంపిణీ

నవతెలంగాణ-దండేపల్లి



కొక్కిరాల రఘుపతిరావు ట్రస్టు ద్వారా ప్రతి ఏటా మహిళలకు బతుకమ్మ కానుకగా అందజేస్తున్న చీరలను మంగళవారం దండెపల్లి మండలంలోని పలు గ్రామాలలో ఆడపడుచుకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గిరిజన కార్పొరేషన్ చైర్మన్ తిరుపతి, కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు మహిళలకు తమ నాయకుడు అధికారంలో ఉన్న లేకున్నా పది సంవత్సరాల పాటు నియోజకవర్గ ఆడపడుచులకు బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తామని చెప్పి ఇచ్చిన మాటకు కట్టుబడి బతుకమ్మ కానుకగా ఆడపడుచులకు చీరలను కానుకగా అందజేస్తున్నారని తెలిపారు. కేసీఆర్ బతుకమ్మ చీరల పంపిణీ పేరిట నిధులు దోచుకుంటున్నారని నాణ్యతలేని చీరలు పంచి తెలంగాణ మహిళలను అగౌరవపరచారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అట్టహాసంగా వాలీబాల్, కుస్తీ ఎంపిక పోటీలు



నవతెలంగాణ-లక్షెట్టిపేట

స్థానిక మహాత్మా జోతిభపూలే(బాలుర) పాఠశాల ఆవరణంలో మంగళవారం అట్టహాసంగా ఉమ్మడి జిల్లా అండర్-19 వాలీబాల్, కుస్తీ ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఐఈఓ అంజయ్య , ఎస్‌జీఎఫ్ కళాశాల సెక్రటరీ బాబురావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటలు దేశ ఔనత్యాన్ని కాపాడుతాయని, ప్రపంచ దేశాలతో పోటీపడడానికి క్రీడలు కూడ ఒక రకంగా ఎంతో దోహధపడుతాయని అన్నారు. క్రీడలకు పెద్దపీట వేస్తున్న లక్షెట్టిపేట ఎంజేపీ ప్రిన్సిపాల్ కె రోనాల్డ్ కిరణ్‌ని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో పీడీ నాంపల్లి, పీఈటీ రాజేష్, పెద్ద ఎత్తున క్రీడాకారులు పాల్గొన్నారు.

ఆర్‌ఎంపీ వైద్యం వికటించి యువకుడు మృతి



ఆందోళన చేస్తున్న కుటుంబ సభ్యులు, బంధువులు, మృతి చెందిన మధుకర్(ఫైల్)

నవతెలంగాణ-లక్షెట్టిపేట/దండేపల్లి

దండేపల్లి మండలం కొత్త కొమ్ముగూడెం గ్రామ పంచాయతీ పరిదిలోని కొర్విచెల్మ గ్రామానికి చెందిన భత్తుల మధుకర్(26) యువకుడు ఆర్‌ఎంపీ వైద్య వికటించి మృతి చెందినట్లు లక్షెట్టిపేట ఎస్ఐ పి సతీష్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. మధుకర్‌కు ఈ నెల 18న తీవ్రంగా జ్వరం రావడంతో కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తీసుకెళుండగా కన్నెపెల్లి గ్రామానికి చెందిన ఆర్‌ఎంపీ బొడ్డు శ్రీనివాస్ వైద్యం చేస్తానని మూడు ఇంజక్షన్‌లు ఇచ్చి అక్కడి నంచి వెళ్లిపోయాడు. కాసేపటికి మధుకర్ తీవ్రమైన చలితో వనికి పోయి అపస్మారక స్తితికి చేరుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు మళ్లి బొడ్డు శ్రీనివాస్‌ను సంప్రదించగా వైద్యంలో ఏదో పొరపాటు అయిందని మంచిర్యాల ఆస్పత్రికి తరళించాలని సూచించాడు. మంచిర్యాల ఆస్పత్రిలో వైద్యులు ఆర్‌ఎంపీ వైద్య వికటించి మెదడులో సమస్య ఉదని హైదరాబద్‌కు తీసుకెల్లాలని సూచించడంతో మూడు రోజులు చికిత్స అనంతరం బ్రెయిన్ డెడ్ అయిందని అక్కడి వైద్యులు తెలపడంతో మళ్లీ మంచిర్యాల ఆస్పత్రి తీసుకురాగా మంగళవారం మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు. దీంతో మృతదేహంతో లక్షెట్టిపేట ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చిన కటుంబ సభ్యులు రోడ్డుపై బైటాయించి ఆందోళనకు దిగారు. ఆర్‌ఎంపీ శ్రీనివాస్‌పై చర్యలు తీసుకోవాలని డిమండ్ చేశారు. ఈ మేరకు మృతుడి తండ్రి భత్తుల లింగయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఘనంగా ఎన్‌ఎస్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవం



నవతెలంగాణ-మందమర్రి

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రావు, ఎన్‌ఎస్‌ఎస్ పీఓ రామయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ విద్యార్థులందరూ ఎన్‌ఎస్‌ఎస్ లో పాల్గొని 'ఎన్‌ఎస్‌ఎస్ తీమ్ నాట్ మి బట్ యు' అందరం పాటించి సామాజిక దేశసేవలో నిస్వార్థంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమాజంలోని మూఢ నమ్మకాలు, సామాజిక రుగ్మతలు నిర్మూలనలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ సందర్భంగా ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఇన్‌చార్జి రామయ్యను ప్రిన్సిపాల్ అద్యాపకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజమల్లు, అమెరున్నిషా, జి శ్రీనివాస్, జగన్ మోహన్, ప్రదీప్, ప్రభాకర్, బానేష్, వజీర్ అలీ, సతీష్, శ్రీకాంత్, అనిత విద్యార్థులు పాల్గొన్నారు.

108 అంబులెన్స్ తనిఖీ



నవతెలంగాణ-జన్నారం

మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఉన్న 108 అంబులెన్స్ వాహనాన్ని మంగళవారం స్పెషల్ ఆడిటర్ ఫకీర్ దాస్, ప్రోగ్రామ్ మేనేజర్ స్రామాట్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వాహనంలోని వైద్య పరికరాలు సక్రమంగా పనిచేస్తున్నయా లేదా.. ఏమైనా కాలంచెల్లిన మందులు ఉన్నాయా అని తనిఖీ చేశారు. అలాగే అన్ని రకాల ఎమర్జెన్సీ మెడిసిన్స్ ఉన్నాయా లేదా.. అని పూర్తిస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించారు. వెహికల్ కండిషన్ ఏ విధంగా సక్రమంగా ఉందా లేదా అని చూశారు. ఈ తనిఖీలో మంచిర్యాల జిల్లా ఎమర్జెన్సీ మేనేజ్మెంట్ ఎగ్జిక్యూటివ్ అధికారులు 108 ఈఎంటీ కిషన్, పైలట్ సంపత్ జాడి, రమేష్ రఫీక్ ఉన్నారు.

పోలీసులపై ప్రజలకు నమ్మకం కల్పించాలి

● రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్



నవతెలంగాణ-తాండూర్

ప్రజలకు పోలీసులపై నమ్మకం కలిగేలా పోలీస్ అధికారులు కృషి చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ అన్నారు. మంగళవారం తాండూర్ సర్కిల్‌లోని మాదారం, తాండూర్, భీమిని, కన్నెపల్లి పోలీస్‌స్టేషన్‌లను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితులు పోలీస్‌స్టేషన్‌కి వెళ్తే సత్వర న్యాయం జరుగుతుందనే నమ్మకం, భరోసా ప్రజల్లో కల్పించాలని సూచించారు. పోలీస్ అధికారులు తరచూ పల్లెనిద్ర కార్యక్రమాలు చేపడుతూ ప్రజలతో మమేకం కావాలన్నారు. పోలీస్‌స్టేషన్ల పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. రికార్డ్ లను పరిశీలించారు. పిర్యాదుల విషయంలో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని తెలిపారు. అధికారులు పోలీస్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల గురించి క్షుణ్ణంగా తెలుసుకోవాలని, గ్రామాలలోని బౌగోలిక పరిస్థితులు, ప్రధాన వృత్తి, ఆర్థిక సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయని విషయాన్ని గ్రహించి నేరాల నియంత్రణకు కృషి చేయాలని అన్నారు. మహిళలను చైతన్య పరుస్తూ మహిళలు చట్టాల గురించి అవగాహన కల్పించాలని ఎస్ఐ సౌజన్యకు సూచించారు. గ్రామాల్లో బాల్య వివాహాలు సాంఘిక దురాచారాల నిర్మూలన కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులకు ర్యాగింగ్ ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కల్పించాలని సూచించారు. పోలీసులంటే నేరాల నియంత్రణతో పాటు సామాజిక బాధ్యత గల అధికారులన్న విషయాన్ని ప్రతి ఒక్కరికి తెలిసేలా వ్యవహరించాలని సూచించారు. ప్రతి గ్రామంలో ఒక నిఘ వ్యవస్థను ఏర్పాటు చేసుకని అక్కడి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తాండూర్ సీఐ కుమార్ స్వామి, మాదారం ఎస్ఐ సౌజన్య, తాండూర్ ఎస్ఐ కిరణ్, ఎస్ఐ భీమిని విజయ్ కుమార్, ఎస్ఐ కన్నెపల్లి గంగారాం ఉన్నారు.

డివిజన్ స్థాయి క్రీడా పోటీలు

నవతెలంగాణ-లక్షెట్టిపేట

మండల కేంద్రంలోని ఎంజేపీలో మంగళవారం గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల డివిజన్ స్థాయి క్రీడా పోటీలను జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి మడావి గంగారాం హట్టహాసంగా ప్రారంభించారు. ఆశ్రమ పాఠశాల బాలబాలికలకు అండర్-14,17 విభాగంలో వాలీబాల్, కబడ్డీ, కోకో, టెలికాయిట్, ఆర్చరీ, క్యారమ్స్, చెస్, అథ్లెటిక్స్ లో 100, 200,400, 800, 3 కిలోమీటర్స్ రన్నింగ్, లాంగ్ జంప్, హైజంప్, షాట్ పుట్ క్రీడా పోటీలు నిర్వహించారు. డివిజన్ స్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులు ఈ నెల 27న ఆసిఫాబాద్‌లో నిర్వహించే జోనల్ స్థాయి పోటీలో పాల్గొంటారు. ఈ రోజు జరిగిన డివిజన్ పోటీలలో 150 మంది బాలురు, 90 మంది బాలికలు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

● మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్



నవతెలంగాణ-కాసిపేట

జ్వరాలు అధికమవుతున్న నేపథ్యంలో మండంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిచాలని కలెక్టర్ కుమార్ దీపక్ వైద్య సిబ్బందికి సూచించారు. మంగళవారం ఆయన మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సోనాపూర్ గ్రామ పంచాయతీలోని ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థులకు పాఠాలు చెప్పి విద్యార్థులతో పాఠాలు చదివించారు. విద్యార్థులకు మంచి బోధన, మద్యాహ్న భోజనం నాన్యత లోపించకుండా మెను ప్రకారం అందించాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. గట్రావ్‌పల్లి పంచాయతీని సందర్శించి పారిశుధ్య పనులను పరిశీలించారు. కలెక్టర్ వెంట ఎంపీడీఓ సత్యనారాయణ సింగ్, డివిజనల్ పంచాయతీ అధికారి షేక్ సఫ్దర్ అలీ, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన తహసీల్దార్

నవతెలంగాణ-హాజీపూర్



మండలంలోని ముల్కల్లలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, గుడిపేట్‌లోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకులాల్లో మంగళవారం తహసీల్దార్ శ్రీనివాస్ రావు దేశ్ పాండే ఆకస్మికంగా తనిఖీ చేశారు. మహాత్మ జ్యోతి బాపూలే గురుకులం వంటగది అపరిశుభ్రంగా ఉండడంపై అసహనం వ్యక్తం చేశారు. మూడు పాఠశాలలలోనూ మధ్యాహ్న భోజనంపై విద్యార్థులు కొద్దిగా అసంతప్తి వ్యక్తం చేశారని దీనిపై మధ్యాహ్న భోజనాన్ని వండుతున్న వాళ్లతో అక్కడే మాట్లాడి ఇకనుండి జాగ్రత్తగా శుభ్రంగా పిల్లలకు నాణ్యమైన భోజనాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలని వాళ్లని, సంబంధిత పాఠశాల అధ్యాపకులను ఆదేశించారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నవతెలంగాణ-నస్పూర్



సింగరేణి ప్రాంతాల్లో ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని శ్రీరాంపూర్ ఏరియా జీఎం సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం స్వచ్ఛత ప్రత్యేక కార్యక్రమం 4.0లో భాగంగా సీసీసీ టౌన్షిప్‌లోని మైదానంలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థ కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాలు నిర్వహిస్తుందని, అందులో భాగంగా సీసీసీ టౌన్షిప్‌లోని మైదాన పరిసర ప్రాంతాలను శుభ్రపరచడం చాలా అభినందించదగిన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టూ జీఎం సత్యనారాయణ, గుర్తింపు సంఘం శ్రీరాంపూర్ ఏరియా అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ కొమురయ్య, అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షులు కె వెంకటేశ్వర్‌రెడ్డి, డీజీఎం సివిల్ ఆనంద్ కుమార్, ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ హనుమాన్‌గౌడ్, సివిల్ ఇంజనీర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

మందమర్రి : స్వచ్ఛత ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా మంగళవారం వెంకటేశ్వర స్వామి ఆలయ పరిసరాలలోని జీఎం కార్యాలయం అధికారులు పాల్గొని చెత్తను తొలగించి, శుభ్రం చేశారు. జనరల్ మేనేజర్ దేవేందర్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం రాజేశ్వర్ రెడ్డి, ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, సీఎంఓఏఐ అధ్యక్షుడు రమేష్, వై వెంకటరమణ, డివైజీఎం ఈ అండ్ ఎం, ఎన్విరాన్మెంటల్ అధికారి ప్రభాకర్ పాల్గొన్నారు.


నారాయణ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి



నవతెలంగాణ-నస్పూర్

నారాయణ పాఠశాలపై చర్యలు తీసుకుని గుర్తింపు రద్దు చేసి క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడిపిస్తున్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలని మంగళవారం డీఈఓకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సర్వేనెంబర్ 61లో శ్రీ చైతన్య జూనియర్ కళాశాల భవనంలో నారాయణ స్కూల్ నడిపిస్తున్నారని, ఆ స్కూల్ 2020 తర్వాత అనుమతులు లేకుండా ఏర్పాటు చేశారన్నారు. ఆ స్కూల్ ఐఎస్ఎంఎస్‌లో 2004లో అనుమతి పొందినట్లుగా ఉందని, ఒకవేళ గౌతమ్ బుద్ధ పాత ఫైల్ అయితే కొన్ని సంవత్సరాలు అనుమతి లేకుండా నారాయణ స్కూల్ అని విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసం చేసి నడిపించారన్నారు. అంతేకాకుండా అదే పాఠశాలలో టై, బెల్టు, షుఉస్, సాక్సులు, పుస్తకాలు అమ్ముతూ సూపర్ మార్కెట్ లాగా తయారు చేసి విద్యను వ్యాపారం చేస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలోవిద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్, తెలంగాణ బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జాగిరి రాజేష్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ సల్మాన్ పాష పాల్గొన్నారు.

లాభాల వాటాపై స్పష్టత ఇవ్వాలని రాస్తారోకో



నవతెలంగాణ-నస్పూర్

సింగరేణి సంస్థకు వచ్చిన నికర లాభాలను తెలిపి కార్మికులకు అందజేసే వాటాపై స్పష్టత ఇవ్వాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) ఏరియా ఉపాధ్యక్షుడు పెట్టెం లక్ష్మణ్ డిమాండ్ చేశారు. మంగళవారం టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో సీసీసీ కార్నర్‌లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరం 2023-24లో సింగరేణి సంస్థకు వచ్చిన నికర లాభాలు సుమారుగా రూ.4500 కోట్లు వచ్చాయని సీ అండ్ ఎండీ, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క తెలియజేశారని, కానీ అందులో 33 శాతం పేరుతో 17 శాతం లాభాల వాటాను అందిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ రావు, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కేంద్ర సంయుక్త కార్యదర్శి పానుగంటి సత్తయ్య, కేంద్ర చీఫ్ ఆర్గనైజ్ సెక్రెటరీ పొగాకు రమేష్, నస్పూర్ మండల అధ్యక్షుడు అక్కురి సుబ్బయ్య, కేంద్ర కార్యవర్గ సభ్యులు గోపియా నాయక్, సాదుల భాస్కర్, గడ్డం సుధాకర్, కురుమ వికాస్, బిరుదు శ్రీనివాస్, దుర్గం రవి, బత్తుల రాజేశం, మారం శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, సాల్మన్, తిరుపతిరెడ్డి, నరేష్, చిప్ప రమేష్, కిషోర్, రాజేందర్ పాల్గొన్నారు.

కార్మికులకు ఈ నెల వేతనంతో పాటు దసరా అడ్వాన్సు

నవతెలంగాణ-జైపూర్

సింగరేణి బొగ్గు గని కార్మికులకు యాజమాన్యం దసరా అడ్వాన్సు ప్రకటించింది. సెప్టెంబర్ నెల జీతంతో పాటు దసరా అడ్వాన్సు రూ. 25వేల చొప్పున కార్మికుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నట్లు వెల్లడించింది. బదిలీ వర్కర్లకు రూ.12,500 చొప్పున దసరా అడ్వాన్సు ప్రకటించిన యాజమాన్యం అడ్వాన్సు మొత్తం తదుపతి 10 నెలల వ్యవధితో తిరిగి కార్మికుల జీతాల నుండి రికవరీ చేయడానికి నిర్ణయించింది. కాగా సెప్టెంబర్ నెల జీతంతో పాటు దసరా అడ్వాన్సును అక్టోబర్ 3న కార్మికుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నట్లు తెలిపింది.

మాదారం జీపీలో పారిశుధ్య పనులు

నవతెలంగాణ-తాండూర్

ఆరోగ్య కమిటీ సూచనల మేరకు పంచాయతీలలో పారిశుధ్య పనులను వేగవంతం చేసినట్లు పంచాయతీ కార్యదర్శి సౌందర్య తెలిపారు. మంగళవారం మాదారం పంచాయతీలోని పోచమ్మ పల్లిలో మురికి కాలువల పూడికతీత పనులు చేయించారు. మాదారం పంచాయతీలో గ్రామపంచాయతీ సిబ్బంది సింగరేణి పారిశుధ్య కార్మికులు క్రమం తప్పకుండా పారిశుధ్య పనులు చేస్తున్నట్లు తెలిపారు. పంచాయతీ ప్రజలు ఇంటి పరిసరాలలో నీరు నిలవకుండా చూసుకోవాలని సూచించారు. రేచీని పంచాయితీలలో పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్ పారిశుధ్య పనులు నిర్వహిస్తూ ఇంటి పన్నులు వసూలు చేశారు. ప్రజలు సకాలంలో ఇంటి పన్నులు చెల్లించాలని ఆయన కోరారు.

అటవీ అనుమతులు ఇప్పించాలి

● కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసిన ఎంపీ వంశీ, ఎమ్మెల్యే వివేక్

నవతెలంగాణ-జైపూర్



చెన్నూర్ నియోజకవర్గం పరిధిలో చేపట్టిన జాతీయ రహదారి నిర్మాణ పనులతో పాటు ఇతర రహదారుల నిర్మాణానికి అటవీ అనుమతులు ఇవ్వాలని ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి కోరారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణతో కలిసి మంగళవారం ఢిల్లీలో కేంద్ర రోడ్డు రవాణ, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిశారు. నిజామాబాద్-జగ్దల్‌పూర్ మధ్య నిర్మిస్తున్న జాతీయ రహదారి నెం.63లో భాగంగా భీమారం సమీపంలో గల జోడు వంతెన నిర్మాణంలో జరుగుతున్న జాప్యంతో అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్లు వివరించారు. జోడు వాగు వంతెన వద్ద రోడ్డు మర్మత్తుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.కోటి 80 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. కాగా జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా జోడు వాగు వంతెన రోడ్డు విస్తరణకు రూ.100 కోట్లు మంజూరు చేస్తున్నట్లు కేంద్ర మంత్రి ప్రకటించినట్లు తెలిపారు. అదే విధంగా కోటపల్లి మండలం నక్కలపల్లి రహదారిలో గల వాగుపై వంతెన నిర్మాణం కోసం అటవీ అనుమతులు ఇప్పించాలని కోరుతూ కేంద్ర మంత్రికి వినతి పత్రం అందజేసినట్లు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తెలిపారు.

ఐటీఐలో ఐదవ విడత అడ్మిషన్లు ప్రారంభం

నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ ఏరియాలోని ప్రభుత్వ ఐటీఐలో ఖాళీగా ఉన్న సీట్లకు ఐదవ విడత అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ఐటీఐ ప్రిన్సిపాల్ సుజాత ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు సెప్టెంబర్ 23వ తేదీ నుంచి 28వ తేదీ వరకు ఐటీఐ.తెలంగాణ.జీఓవీ.ఇన్ వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. 1,2,3,4 విడతలలో నమోదు చేసుకున్న అభ్యర్థులు మళ్లీ నమోదు చేయవలసిన అవసరం లేదని, దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో అప్లికేషన్ ప్రింటెడ్ కాపీతో పాటు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో శ్రీరాంపూర్ ప్రభుత్వ ఐటీఐలో హాజరు కావాలన్నారు. వాక్ ఇన్ అడ్మిషన్ సెప్టెంబర్ 25వ తేదీ నుండి 28వ తేదీ ఉదయం 11గం వరకు హాజరుకావాలని పేర్కొన్నారు. ఇప్పటి వరకు సీట్లు కేటాయించబడిన అభ్యర్థులకు అవకాశం లేదని ఇది గమనించాలని పేర్కొన్నారు.

ఎమ్మెల్సీ బరిలో మండల వాసి

నవతెలంగాణ-జన్నారం

మండలానికి చెందిన రాపాల రాజు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ బరిలో ఉంటున్నట్లు తెలిపారు. ఉస్మానియాలో డాక్టరేట్ పొందిన విద్యావేత్త, మధ్య తరగతి కుటుంబానికి చెందిన రాపాల రాజు ప్రస్తుతం సూర్య కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఉమ్మడి కరీంనగర్, ఆసిఫాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నాని, నిరుద్యోగులు, ప్రయివేట్ టీచర్స్, లెక్చరర్లు, ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. సెప్టెంబర్ 30 నుంచి నవంబర్ 6 వరకు ఓటు నమోదు కార్యక్రమం ఉంటుందని అర్హులైన ప్రతి ఒక్కరు తమ ఓటును నమోదు చేసుకోవాలని కోరారు.

కిశోర బాలికలకు ఉచితంగా రక్త పరీక్షలు

నవతెలంగాణ-జన్నారం

మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో హెచ్‌పీ సందీప్ ఆధ్వర్యంలో కిశోర బాలికలకు రక్త పరీక్షలు నిర్వహించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉన్న చిన్నారులను బరులను, ఎత్తులను కొలిచారు. కిశోర బాలికలు మంచి పౌష్టిక ఆహారం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ కమలాకర్, గ్రామ కార్యదర్శి లావణ్య అంగన్‌వాడీ టీచర్లు జాడి సంజీవరాణి గంజాయిల జమున, ఆశా కార్యకర్త రజిత పాల్గొన్నారు.

సర్వేయర్ల సేవలను ప్రభుత్వం వినియోగించుకోవాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్



రాష్ట్రవ్యాప్తంగా లైసెన్స్ సర్వేయర్ల సేవలను ప్రభుత్వం వినియోగించుకోవాలని సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ కోరారు. ఎమ్మెల్యే కోవలక్ష్మిని సంఘం తరపున కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భూముల కొలతలకు ముందు మ్యాపింగ్ విధానాన్ని తీసుకురావడం సంతోషంగా ఉందని అన్నారు. అయితే ఇదే సందర్భంలో ధరణిలో ఆన్‌లైన్‌లో సరిహద్దులు చూసే విధంగా టెక్నాలజీ వచ్చిందన్నారు. దీని అభివృద్ధి కోసం తమ సేవలు ఎంతగానో ఉపయోగపడతాయని, ప్రభుత్వం విషయాన్ని గ్రహించి తమను తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి సాయి కృష్ణ సభ్యులు పాల్గొన్నారు.

కోసరలోని ఊట కుంట సందర్శన

నవతెలంగాణ-ఆసిఫాబాద్



జిల్లా పర్యటనకు వచ్చిన కేంద్ర జలశక్తి అభియాన్ సెంట్రల్ నోడల్ అధికారి కృష్ణ కుమార్ మండలంలోని కోసర గ్రామ సమీపంలో గల అమృత్ సర్ ఊట కుంటను సందర్శించారు. కుంట ఉపయోగాన్ని అడిగి తెలుసుకుని పలు సూచనలు సలహాలు చేశారు. ప్రజలకు ఉపయోగపడే పనులు చేయడం వల్ల పథకం సద్వినియోగం అవుతుందన్నారు. కార్యక్రమంలో డీఆర్డీఓ దత్తారం, ప్రాజెక్టు అధికారి ఆంజనేయులు, ఎంపీడీఓ శ్రీనివాస్, ఈజీఎస్ ఏపీఓ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పీఆర్టీయూటీఎస్ సభ్యుల రాజీనామాలు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఆసిఫాబాద్ జిల్లా పీఆర్టీయూ టీఎస్ సంఘానికి చెందిన కొంతమంది సభ్యులు తమ సభ్యత్వానికి రాజీనామాలు చేస్తున్నట్లు ప్రకటించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని లుంబిని దీక్ష భూమిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఇటీవల కాగజ్‌నగర్‌లో జరిగిన జిల్లా సంఘం ఎన్నికల్లో ఏజెన్సీ ప్రాంతాలకు చెందిన వారికి ప్రాధాన్యం ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. ఒకే ప్రాంతానికి చెందిన వారికి రెండు కీలక జిల్లా పదవులతో పాటు పలు కీలక పదవులు ఇవ్వడం శోచనీయమన్నారు. జిల్లాలోనే అధిక క్రియాశీలక సభ్యత్వాలను కలిగిఉన్న ఏజెన్సీ ప్రాంత మండలాలకు ప్రాధాన్యత ఇవ్వక పోవడంతో పాటు సంఘంలోని కీలక పదవులలో ఒక్కటైనా తమకు దక్కకపోవడం బాధాకరమన్నారు. ఈ నేపథ్యంలో ఏజెన్సీ ప్రాంతంలోని మండల అధ్యక్ష కార్యదర్శులతో పాటు ఇతర కార్యవర్గ సభ్యులు రాజీనామాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏజెన్సీ ప్రాంత మండలాల మండల అధ్యక్ష కార్యదర్శులు ఆత్రం దత్తు, రాథోడ్ రవీందర్, రోహిదాస్, సురేఖ లక్ష్మీకాంత్, రవీందర్, శివప్రసాద్, రవితేజ, వినోద్ కుమార్, యువరాజ్, ఘోర్సింఘ్, జంగు మోహన్, వసంత్ పాల్గొన్నారు.

బోనస్ ఇప్పించిన ఘనత ఏఐయూటీసీదే

నవతెలంగాణ-రెబ్బెన

సింగరేణి కార్మికులకు లాభాల వాటలో 33శాతం బోనస్ ఇప్పించిన ఘనత ఏఐటీయూసీదేనని గుర్తింపు సంగం గోలేటి బ్రాంచ్ కార్యదర్శి తిరుపతి అన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు రూ. 5000 బోనస్ తొలిసారిగా ఇప్పించామన్నారు. గోలేటి సీహెచ్‌పీలో మంగళవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఉపాధ్యక్షుడు భయ్యా మొగలితో కలిసి ఆయన హాజరై మాట్లాడుతూ కార్మికులకు దసరా పండుగ ముందు కార్మికులకు రావాల్సిన లాభాలలో వాటా సీఎంతో మాట్లాడి 33శాతం వాటా కార్మికులకు ఇప్పించడం జరిగిందని, మరొక కొత్త హక్కుగా కాంట్రాక్ట్ కార్మికులకు రూ.5000 కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. కార్మికులు వచ్చిన లాభాల్లో వాటను సక్రమంగా వినియోగించుకోవాలని, ఆ రోజుల్లో గవర్నమెంట్‌తో కొట్లాడి ఇప్పిచ్చిన ఘనత కూడా తమదేనని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీలు సముద్రాల ఆనంద, కే కిరణ్‌బాబు, ఫిట్ సెక్రటరీ అంబటి రామయ్య అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ వెలుతూరి శ్రీనివాస్, సేఫ్టీ కమిటీ, మైన్స్ కమిటీ సభ్యులు సురేష్, కోరి వేణు, కాస శ్రీనివాస్, గజ్జల రాజయ్య పాల్గొన్నారు.

ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో యోగా పోటీలు



నవతెలంగాణ-మందమర్రి

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో అండర్ 14, 17 యోగా పోటీలను నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌ను మాజీ ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు, ఎస్జిఎఫ్ కార్యదర్శి సిహెచ్ ఫణిరాజ్ ప్రారంభించారు. గెలిచిన క్రీడాకారులు జోనల్ స్థాయిలో ఆడడానికి అర్హులని నిర్వాహకులు తెలిపారు. టోర్నమెంట్‌లో అన్ని విభాగాల నుండి 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. న్యాయనిర్ణేతలుగా రోహిత్ వ్యవహరించారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా చెస్ అసోసియేషన్ చైర్మన్, యోగా కన్వీనర్ ఈగ కనకయ్య, కో కన్వినర్ ఎ.కల్పన, బీఆర్ఎస్ నాయకులు కొంగల తిరుపతిరెడ్డి, లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ కరస్పాండెంట్ దామెర్ల సిద్దయ్య, పిఈటి కె.కుమార్, రేణుక, ప్రయివేట్, ప్రభుత్వ పాఠశాలల పీడీ, పీఈటీలు పాల్గొన్నారు.

సందేశ్ భరద్వాజ్‌కు హిందీ సేవా సమితి సన్మానం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

హిందీ డైలీ పత్రిక సంపాదకులు సందేశ్ భరద్వాజ్‌ను సత్యశోధక సమాజ స్థాపన 151వ దినోత్సవాన్ని పురస్కరించుకొని హిందీ భాషా సేవా సమితి జిల్లా శాఖ కార్యవర్గ సభ్యులు ఘనంగా సన్మానించారు. మంగళవారం పట్టణంలోని పూలే కార్యాలయంలో బౌద్ధ మహాసభ మాలీ మహా సంఘం తరపున ప్రముఖ సాహితీవేత్త మధు బావల్కర్, సాంబన్న శేన్డే సందేశ్ భరద్వాజ్‌ను శాలువా మెమెంటుతో సత్కరించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత సందేశ్ మాట్లాడుతూ హిందీ భాషాభివృద్ధి కోసం హిందీ భాష సేవా సమితి సభ్యులు పది సంవత్సరాలుగా నిరంతరంగా కృషి చేస్తున్నారని తెలిపారు. హిందీ భాషా సేవా సమితి జిల్లా అధ్యక్షులు సుకుమార్ పెట్కులే మాట్లాడుతూ సందేశ్ భరద్వాజ్ జిల్లాలో హిందీ పత్రికను ప్రారంభించి అనతి కాలంలోనే హిందీ దినోత్సవం రోజు దేశ రాజధాని ఢిల్లీ మహానగరంలో కేంద్ర మంత్రి అమిత్ షా పాల్గొన్న హిందీ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని తెలంగాణ వాణిని దేశ రాజధానిలో వినిపించి హిందీ పేరు ప్రతిష్ఠల్ని దేశవ్యాప్తం చేసినందుకు ఘనంగా సన్మానించామని తెలిపారు. కార్యక్రమంలో సాంబన్న షిండే, చంద్రశేఖర్ అంబేకర్, జావేద్ అలీ పాల్గొన్నారు.



శాంతిభద్రతల పరిరక్షణలో ప్రభుత్వం విఫలం

- ఎమ్మెల్యే కోవ లక్ష్మి

నవతెలంగాణ-ఆసిఫాబాద్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

శాంతిభద్రతల పరిరక్షణలో ప్రభుత్వం, పోలీస్ వ్యవస్థ పూర్తిగా విఫలమైందని దీనికి నిదర్శనమే జైనూర్ సంఘటన అని ఎమ్మెల్యే కోవ లక్ష్మీ ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, జిల్లా నాయకురాలు సరస్వతి, కుమురం భీమ్ మనుమడు సోనేరావు, తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు బుర్స పోచయ్యతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జైనూర్ ఘటనకు సంబంధించి ఉట్నూర్‌లో నిర్వహించిన ఆదివాసీ సంఘాల సమావేశానికి మంత్రి సీతక్క తనకు సమాచారం ఇవ్వకపోవడాన్ని తీవ్రంగా ఖండించారు. ఆదివాసీ మహిళకు న్యాయం చేయాలని, రూ.50 లక్షల ఎక్స్ గ్రేషియోతో పాటు ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. జైనూర్ లో ఇంకా 144 సెక్షన్ కొనసాగుతుండడంతో అనేక మంది పేదలకు పూట గడవక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అటువంటి పేదవారిని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఆదివాసీ మహిళకు న్యాయం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. మహిళకు జరిగిన అన్యాయంపై ఆదివాసీ సంఘాలు బంధు పిలుపు ఇచ్చిన రోజున ఉట్నూర్ పర్యటనలో పాల్గొని శంకుస్థాపనలు చేయడం ఒక ఆదివాసీ మంత్రిగా సీతక్కకు తగదని హితవు పలికారు. ఆదివాసులపై దాడులు కొనసాగుతూనే ఉన్నాయని నార్నూర్‌లో రాథోడ్ జితేందర్‌ను కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు చనిపోయేలా కొట్టిన పట్టించుకునే వారు లేరని, తాడిహత్నూర్‌లో ఉపాధ్యాయ దంపతుల హత్య రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి తెలుపుతుందన్నారు. ఆదివాసీ మహిళకు అండగా ఉండి న్యాయం చేసేదాకా పోరాడుతామని స్పష్టం చేశారు. మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు మాట్లాడుతూ సమస్యను సామాజిక కోణంలో ఆలోచించకుండా ప్రభుత్వం రాజకీయం చేయాలని చూస్తుందని ఆరోపించారు. సమస్య శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని ఆదివాసులు ఎదుర్కొంటున్న సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. ఆదివాసీ ప్రాంతాల్లో ఎక్కువగా వలసలు కొనసాగుతున్నాయని, వీటి నివారణకు ప్రత్యేక కమిటీ వేయాలన్నారు. జైనూర్ సంఘటనలో జరుగుతున్న అక్రమ అరెస్టులకు సంబంధించి విడుదలైన వారితో త్వరలోనే ప్రత్యేక సమావేశం నిర్వహించి నిజాలు వెల్లడిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

సమాజ సేవలో విద్యార్థులు ముందుండాలి

- ప్రభుత్వ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సతీష్
- ఘనంగా ఎన్ఎస్ఎస్ దినోత్సవం



కాగజ్‌నగర్ : మాట్లాడుతున్న ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సతీష్

నవతెలంగాణ-కాగజ్‌నగర్

సమాజ సేవలో విద్యార్థులు ముందుండాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సతీష్ అన్నారు. జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ దినోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవచేసే అదృష్టం అతి తక్కువ మందికి వస్తోందన్నారు. విద్యార్థి దశ నుండే సమాజ సేవకు అంకితం కావాలని సూచించారు. పది మందికి సేవ చేసినప్పుడే గుర్తింపు వస్తుందని తెలిపారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ప్రకాష్ మాట్లాడుతూ రోడ్డుపై వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని, విద్యార్థి దశనుండే దానిని అలవాటు చేసుకోవాలని సూచించారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొనేలా చూడాలన్నారు. ఆడపిల్లలకు జన్మనివ్వడం పట్ల సమాజంలో ఇప్పటికే అనేక మార్పు వచ్చిందని ఇంకా మార్పు రావాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు జయంతి, సత్యనారాయణ, అశోక్, దివ్య పాల్గొన్నారు.

వాంకిడి : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) డేను పురస్కరించుకొని కళాశాల ఆవరణలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. నాట్ మీ బట్ యు అనే నినాదంతో ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ సేవా దృక్పథాన్ని అలవర్చుకొని సమాజ సంక్షేమం, జాతీయ సేవకు పాటుపడాలని కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఎస్ సురేందర్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సంతోష్, రాజమౌళి, శ్రీధర్, కిరణ్ కుమార్, తిరుపతి, సంతోష్, సత్యం, అశ్విని, శ్రీకాంత్, వాలంటీర్‌లు పాల్గొన్నారు.



వాంకిడి : మాట్లాడుతున్న ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సురేందర్ కుమార్

మెడికల్ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

- ఎమ్మెల్యే కోవ లక్ష్మి

నవతెలంగాణ-ఆసిఫాబాద్



మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఎమ్మెల్యే కోవలక్ష్మి అన్నారు. పార్టీ నాయకులతో కలిసి మెడికల్ కళాశాల సందర్శించి ప్రిన్సిపాల్ సతీష్‌తో మాట్లాడి విద్యార్థుల వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆదివాసీ వెనుకబడిన ప్రాంతం అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో జిల్లాకు మెడికల్ కళాశాల గత బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. అయితే ప్రొఫెసర్ల నియామకంలో కూడా ప్రస్తుత ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. నూతన ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడుస్తున్నప్పటికీ కళాశాల అభివృద్ధి కోసం కనీస చర్యలు తీసుకోలేదన్నారు. భావి ఆరోగ్య సమాజాన్ని నిర్మించే గొప్ప వ్యక్తులు వైద్యులని వారికి మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంటుందన్నారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా మెడికల్ కళాశాలపై దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు పోచయ్య, పార్టీ జిల్లా నాయకురాలు సరస్వతి పాల్గొన్నారు.

గిరి విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

- డీటీడీఓ రమాదేవి
- అట్టహాసంగా డివిజనల్ లెవెల్ గేమ్స్



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న డీడీ రమాదేవి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

గిరిజన విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిని రమాదేవి అన్నారు. జిల్లా కేంద్రంలోని క్రీడా పాఠశాల మైదానంలో ఏటీడీఓ చిరంజీవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆసిఫాబాద్ డివిజనల్ స్థాయి ఆశ్రమ పాఠశాల క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందన్నారు. విద్యార్థులు కూడా చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, ప్రభుత్వం ఇస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం గిరిజన క్రీడ అధికారి బండమీనారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, టెన్నికాయిట్, క్యారం, చెస్‌తో పాటు అథ్లెటిక్స్, ఆర్చరీ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. మొత్తం 300 మందికి పైగా పాల్గొన్నారని తెలిపారు. గెలుపొందిన వారు ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే ఆసిఫాబాద్ మంచిర్యాల జిల్లాల జోనల్ పోటీలలో పాల్గొననున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఏసీఎంఓ ఉద్దవ్, జీసీడీఓ శకుంతల, క్రీడా పాఠశాల హెచ్‌ఎం జంగు, పీఈటీ మధుసూదన్, కృష్ణమూర్తి, గుండం లక్ష్మణ్, మంగావతి, కోచ్ విద్యాసాగర్, అరవింద్ పాల్గొన్నారు.

ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షకు తత్కాల్

నవతెలంగాణ-ఆసిఫాబాద్

అక్టోబర్ నెలలో నిర్వహించే ఓపెన్ టెన్త్ ఇంటర్ పరీక్షలకు ఫీజు చెల్లించేవారు తత్కాల్ పథకం కింద ఈ నెల 30వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించాలని జిల్లా ఇన్‌చార్జి విద్యాధికారి ఉదయ బాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సాధారణ ఫీజుతో పాటు తత్కాల్‌లో చెల్లించేవారు పదవ తరగతికి రూ.500 అదనంగా, ఇంటర్మీడియట్‌కు రూ.1000 అదనంగా చెల్లించాల్సి ఉంటుందని, మీసేవ లేదా ఆన్‌లైన్‌లో డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.తెలంగాణఓపెన్‌స్కూల్.ఓఆర్‌జీ.ఇన్ వెబ్ సైట్ సంప్రదించాలని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పోగొట్టుకున్న మొబైల్ అప్పగింత

నవతెలంగాణ-ఆసిఫాబాద్



గత మార్చి నెలలో మండలంలోని బూరుగూడ గ్రామానికి చెందిన అశోక్ తన మొబైల్ ఫోన్ పోగొట్టుకోగా సీఐ సతీష్ బాధితునికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితుడు మొబైల్ పోగొట్టుకున్న తర్వాత ఫిర్యాదు చేశారని, దానిని ఆధారంగా చేసుకుని సీఈఐఆర్ పోర్టల్‌తో ఫోన్ గుర్తించినట్లు తెలిపారు. ఎవరైనా తన మొబైల్ పోగొట్టుకుంటే వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. మొబైల్ ట్రేస్ చేయడంలో కృషిచేసిన సిబ్బందిని అభినందించారు.

కేజీబీవీలలో ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలోని కస్తూర్బా గాంధీ గురుకుల విద్యాలయాల్లో ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కార్తీక్ డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు టీకానందుతో కలిసి కలెక్టర్ వెంకటేష్ ధోత్రేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 15 మండలాల్లో కేజీబీవీలో పనిచేస్తున్న అనేక మంది గురుకులాల్లో ఉద్యోగం వచ్చి వెళ్లిపోయారని, దీనితో కేజీబీవీలు పూర్తిగా ఖాళీ అయి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిల్లాలోని విద్యావ్యవస్థలో కేజీబీవీల పాత్ర ఎంతో ఉందని, ఖాళీలను వెంటనే భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో పాటు జిల్లాలో రెగ్యులర్ ప్రాతిపదికన విద్యాధికారిని నియమించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు చటారే భీంరావ్ పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ మండలాధ్యక్షుడిగా మెస్రం లింగు



నవతెలంగాణ-నార్నూర్

గాదిగూడ మండల పిఆర్‌టియు అధ్యక్షుడిగా మెస్రం లింగు మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి రమణ తెలిపారు. మంగళవారం ఝరి ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో టీఎస్ పిఆర్‌టియు మండల శాఖ నూతన కమిటీని ఎన్నుకున్నారు. మూడోసారి ఏకగ్రీవంగా మెస్రం లింగు ఎన్నికైనట్లు వెల్లడించారు. ప్రధాన కార్యదర్శిగా జుగ్నక తుకారాం, అసోసియేట్ అధ్యక్షులుగా మోహన్, మహిళా అధ్యక్షురాలిగా కుడ్మెత గీత, కార్యదర్శిగా మెట్ట బాబు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మెస్రం శేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కుడాల రవీందర్, ఎంఈఓ రాపల్లి ఆశన్న పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

విద్యార్థినులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. మంగళవారం బంగారుగూడ కేజీబీవీలో డిగ్నిటి హైజిన్ సానిటరి ప్యాడ్స్ మిషన్‌ను విద్యార్థులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని 18 కేజీబీవీల్లో విద్యార్థులకు లెర్నింగ్ కర్వే, భారత్ పెట్రోలియం కెమికల్స్ లిమిటెడ్ సంస్థలు సంయుక్తంగా, ఏడాదికి సరిపడ సానిటరీ పాడ్స్, ఒక్కొక్క కేజీబీవీకి ఒక్కొక్క ఇన్సినరేటర్ ఇవ్వడం జరిగిందన్నారు. ఇన్సినరేటర్ ఉపయోగాలు తద్వారా ఎటువంటి ఇబ్బంది లేకుండా, పర్యావరణాన్ని కాపాడుకుంటూ, పరిశుభ్రత పద్ధతులను ఏ విధంగా పాటించాలో సూచించారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డీఈఓ ప్రణిత, కేజీబీవీల సంయుక్త అధికారి ఉదయశ్రీ, లెర్నింగ్ కర్వే సంస్థ అధికారి స్వప్న, బీపీసీఎల్ డీలర్ మోనిష్‌రెడ్డి, సేల్స్ ఆఫీసర్ నాగరాజు, పాల్గొన్నారు.

రమేష్ మృతి కాంగ్రెస్‌కు తీరనిలోటు

నవతెలంగాణ - కాసిపేట

కాంగ్రెస్ పార్టీ మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జంగిలి రమేష్ మృతి పార్టీకి తీరని లోటని పార్టీ మండల అధ్యక్షుడు వేముల కృష్ణ పేర్కొన్నారు. ధర్మారావుపేట గ్రామంలో ఇటీవల విష పురుగు కాటుతో అస్వస్థకు గురై హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న రమేష్ సోమవారం మృతి చెందాడు. మంగళవారం రమేష్ అంతిమ యాత్రలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కృష్ణ మాట్లాడుతూ రమేష్ నిత్యం పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ చురుకైన పాత్ర పోషించే వారన్నారు. నివాళులర్పించిన వారిలో టీపీసీసీ ప్రచార కోఆర్డినేటర్ నాథరి స్వామి, మాజీ ఎంపీటీసీ పార్వతి మల్లేశ్, బెల్లంపల్లి పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బోగె శ్రవణ్, మండల యువజన అధ్యక్షుడు కనుకుల రాకేష్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బాలు, సీనియర్ నాయకుడు శేఖర్‌రావు, ఉత్తురి సత్తయ్య, మైనారిటీ సెల్ అధ్యక్షుడు షాకీర్, కొండాపూర్ గ్రామ అధ్యక్షుడు చారి, నాయకులు మహంకాళి, రాజమౌళి ఉన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ చైర్మెన్ వై శోభ, లీడ్ బ్యాంక్ మేనేజర్ ఉత్కల్ సింగ్ అన్నారు. మంగళవారం ఏక్ పేడ్ మాకే నామ్ అన్న నినాదంతో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ప్రాంతీయ వ్యాపార కార్యాలయం వద్ద మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పరిసరాల పరిశుభ్రత కోసం ప్రతి ఒక్కరూ సంవత్సరానికి 100 గంటలు కేటాయించాలని ఆమె అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటిని, తమ గ్రామాన్ని, పని చేసే పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మా బ్యాంకు ద్వారా సేవలందిస్తున్న గ్రామాలు, పట్టణాలకు స్వచ్ఛత సేవా సందేశాన్ని అందించి, స్వచ్ఛతా హీ సేవా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ శ్రీ ప్రభుదాస్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.



వెదురు వాహనం పట్టివేత

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

ఇంద్రవెల్లి అటవీ రేంజ్ పరిధిలోని చిచ్ధరి ఖానాపూర్ అటవీ ప్రాంతం నుంచి మండలం వైపు అక్రమంగా తెస్తున్న వెదురు మ్యాక్స్ వాహనాన్ని ఇన్‌చార్జి రేంజ్ అధికారి శీలానంద్ పట్టుకున్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. చిచ్ధరి అటవీ ప్రాంతం నుంచి గట్టు చప్పుడు కాకుండా రాత్రి సమయంలో మాక్స్ వాహనంలో గత కొంత కాలంగా అక్రమంగా వెదురును తలిస్తున్నట్లు సమాచారం ఉండటంతో, మంగళవారం రాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా సట్వాజి గూడ ఇంద్రవెల్లి మధ్యలో వాహనాన్ని పట్టుకున్నామన్నారు. వెదురు వాహనాన్ని రేంజ్ కార్యాలయానికి తరలించారు. రాజకీయ నాయకుల ఒత్తిడితో కేసును నమోదు చేయాల్సిన అటవీశాఖ అధికారులు కేవలం రూ. 8 వేలు జరిమానా విధించి, విడిచిపెట్టినట్లు సమాచారం. ఈ విషయంపై రేంజి అధికారి శీలానంద్‌కు నవతెలంగాణ వివరణ కోరగా ఈ సమాచారం డీఎఫ్ఓకు సమాచారం అందించడంతో సదరు వ్యక్తి పై కేసును నమోదు చేసినట్టు తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-తలమడుగు

గత నాలుగు రోజుల కింద జిల్లా కేంద్రంలో గణేష్ ఆలయం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎల్మ రుతుజారెడ్డి రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మంగళవారం పరామర్శించారు. మండలంలోని ఖోడద్ గ్రామానికి చెందిన ఎల్మ రాకేష్‌రెడ్డి భార్య రుతుజారెడ్డితో కలిసి జైనథ్ మండలంలోని దీపాయిగూడ గ్రామానికి వెళుతుండగా రోడ్డు ప్రమాదంలో భార్య మృతి చెందగా, భర్త రాకేష్‌రెడ్డి స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఆయన బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. రుతుజారెడ్డి(25) సంవత్సరాలకే చనిపోవడం బాధిత కుటుంబానికి తీరని లోటని, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ నాయకులు కేదారేశ్వర్‌రెడ్డి, తిరుమల్‌గౌడ్, తోట వెంకటేష్, కిరణ్ కుమార్, అబ్దుల్లా, శ్రీనివాస్ రెడ్డి, ప్రకాష్, వెంకట్‌రెడ్డి, గజానన్, అభిరామ్‌రెడ్డి, ప్రకాష్ రెడ్డి, సుదర్శన్‌రెడ్డి ఉన్నారు.

పేకాట స్థావరాలపై పోలీసుల దాడి

- 16 మంది జూదరుల అరెస్టు



నవతెలంగాణ-జైనథ్

మండలంలోని ఆనంద్‌పూర్, కూర, దీపాయిగూడ గ్రామాలలో పేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై వి.పురుషోత్తం తన సిబ్బందితో కలిసి మూడు చోట్ల వేర్వేరుగా తనిఖీ చేయగా, పేకాట ఆడుతున్న ఆనంద్‌పూర్‌కు చెందిన ఏడుగురుని, కూరకు చెందిన ఆరు గురిని, దీపాయిగూడకు చెందిన ముగ్గురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 52 పేక ముక్కలు, నగదు మొత్తం రూ.18,980లను సీజ్ చేసినట్టు తెలిపారు. మండలంలో ఎక్కడ పేకాట, మట్కా, గుట్కా, గంజాయి వంటి అసాంఘిక కార్యక్రమాలకు తావులేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, అట్టి వారిపై ఉక్కుపాదం మోపాలని, జిల్లా డీఎస్పీ ఎల్.జీవన్‌రెడ్డి, సీఐ డి.సాయినాథ్ తెలిపారు. ఎస్ఐ పురుషోత్తం వారి సిబ్బంది శివాజీ, శ్రీనివాస్, స్వామి, నానక్‌రాంలను అభినందించారు. మండలంలో ఎక్కడైనా పేకాట, మట్కా, గంజాయి వంటి అసాంఘిక కార్యకలాపాలు సాగుతున్నట్లయితే జైనథ్ సీఐ 8712659916, జైనథ్ ఎస్సై 8712659929లకు సమాచారం ఇవ్వాలన్నారు. వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

అరెస్టు చేసిన ఆదివాసులను విడుదల చేయాలి



నవతెలంగాణ-ఉట్నూర్

కవ్వాల్ అభయారణ్యంలో ఆవాసాలు ఏర్పాటు చేశారనే నేపంతో అరెస్టు చేసిన ఆదివాసులను బేషరతుగా విడుదల చేయాలనీ, వారిపై నమోదు చేసిన కేసులను ఎత్తివేయాలనీ ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) జిల్లా ఉపాధ్యక్షుడు సిడాం జంగుదేవ్ పటేల్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని ఉట్నూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా జన్నారంలో అటవీ ప్రాంతంలో ఆవాసాలు ఏర్పాటు చేసుకున్నారనే నెపంతో పది మంది ఆదివాసీలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, జైలుకు తరలించడాన్ని ఆదివాసి హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. అటవీ హక్కుల చట్టం 2006 ఆదివాసులకు అడవిలో నివసించే హక్కును కల్పిస్తున్నదని అన్నారు. ఆదివాసులు తమ స్వభావరీత్యా స్థిర నివాసాలు ఏర్పరచకుండా అడవి ప్రాంతాలలో సంచార జీవితం గడుపుతుంటారు. ఆహార సేకరణలో భాగంగా వివిధ అటవీ ప్రాంతాలకు సంచారంగా వెళ్లి మళ్లీ తిరిగి వస్తుంటారు. అందులో భాగంగానే కవ్వాల్ అటవీ ప్రాంతంలో తాత్కాలిక ఆవాసాలను గుడారాలుగా, గుడిసెలుగా ఏర్పాటు చేసుకున్నారు. టైగర్ జోన్ ను ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా ప్రారంభించిన అప్పటి పాలకులు వేల మంది ఆదివాసీలను నిర్వాసితులుగా మార్చారు. నిజానికి కవ్వాల్ పులుల అభయారణ్యం అనే పేరు తప్పితే నేడు అక్కడ ఒక పులి కూడా లేదనే వాస్తవాన్ని అధికారులు దాస్తున్నారు. మరోవైపు నిలువ నీడలేని ఆదివాసీలు తాత్కాలిక ఆవాసాలు ఏర్పాటు చేసుకుంటే వారికి కౌన్సిలింగ్ ఇవ్వకుండా వారిపై క్రిమినల్ చర్యలు చేపట్టడం వారిని జైలుకు పంపడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. నేటీ కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికలకు ముందు ఇంద్రవెల్లిలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ పేరుతో ఆదివాసీలకు జల్.. జంగల్.. జమీన్‌పై అధికారం ఇస్తామని, కుమురంభీం ఆశయాలను కొనసాగిస్తామని మాట్లాడిన ముఖ్యమంత్రి హామీలను విస్మరిస్తూ నేడు ఆదివాసీలను జైలు పాలు చేయడం సరికాదని అన్నారు. వెంటనే అక్రమంగా అరెస్టు చేసినటువంటి ఆదివాసీలపై కేసులు ఎత్తివేసి, విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుమురం కోటేశ్వరరావు, ఆదివాసి విద్యార్థి సంఘం పెందూర్ మోతీరాం, మండల అధికార ప్రతినిధి పెందూర్ జనార్ధన్, మండల కార్యదర్శి, కవ్వాల్, పాలకోరి గ్రామ బాధితులు మెస్రంగంగారాం, సిడాం బాలు, తొడసం విష్ణు, కుమ్ర లక్ష్మణ్, కనక చంద్రభాన్, నైతం మన్కు, సిడాం మోతీరాం, ఆత్రం లాలాషావ్, పెందూర్ సూర్య పాల్గొన్నారు.

కంటైనర్‌ను పట్టుకున్న పోలీసులు స్టేషన్‌కు తరలింపు

నవతెలంగాణ-తలమడుగు

మండలంలోని మహారాష్ట్ర సరిహద్దులోని లక్ష్మీపూర్ చెక్‌పోస్ట్ వద్ద మంగళవారం పోలీసులు యూపీ పాసింగ్‌కు చెందిన కంటైనర్ వాహనాన్ని స్వాధీన పర్చుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అందులో గంజాయి ఉన్నట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. విషయం తెలుసుకున్న డీఎస్పీ, సీఐ, ఎస్సై తలమడుగు పోలీస్ స్టేషన్‌కు చేరుకొని వాహన డ్రైవర్‌ను విచారిస్తున్నట్టు తెలిసింది. కాగా పోలీసులు అక్కడికి ఎవరిని అనుమతించడం లేదు. పోలీసులు విషయాన్ని గోప్యంగా ఉంచడంతో ఆ కంటైనర్‌లో ఏముందోనని పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని కళ్యాణలక్ష్మీ, సీఎంఆర్ఎఫ్ లబ్దిదారులకు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ చేతుల మీదుగా చెక్కులను అందించారు. మంగళవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాసిపేట మండలంకు చెందిన 9 మంది కల్యాణలక్ష్మి, 18 మంది సీఎంఆర్ఎఫ్ లబ్దిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్, మాజీ వైస్ ఎంపీపీ విక్రమ్ రావు, ప్రధాన కార్యదర్శి మైదం రమేశ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గోలేటి స్వామి, గడ్డం పురుషోత్తం, రాపర్తి శ్రీనివాస్, నస్పూరి నర్సింగ్, అడ్వకెట్ రాజన్న, అగ్గి వెంకటేశర్లు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో ప్రభుత్వోపాధ్యాయుడు

నవతెలంగాణ-బోథ్

యూబిట్ కాయిన్ కేసులో ప్రభుత్వ ఉపాధ్యాయుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మండలంలోని సొనాల గ్రామానికి చెందిన ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు యూబిట్ కాయిన్ వ్యవహారంలోని మంగళవారం నిర్మల్ జిల్లా నర్సాపూర్ ఎస్సై హనుమండ్లు ఆయనను అదుపులో తీసుకొని అరెస్టు చేసినట్లు తెలిపారు. దీంతో మండలంలోని యూ బిట్ కాయిన్ వ్యవహారం జరుగడంతో మండలం మొత్తం చర్చనీయాశంగా మారింది.

ఘనంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమం



నవతెలంగాణ-ఉట్నూర్

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సేవాపక్షోత్సవాల కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉట్నూర్ పట్టణంలో బీజేపీ నాయకుడు రాథోడ్ రితీష్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రితేష్ రాథోడ్ మాట్లాడుతూ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు స్వచ్ఛ భారత్ కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ చేసి, తమ గ్రామంలో శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సిపతి లింగాగౌడ్, బొడ్డు కిరణ్, తన్నీరు సతీష్, బింగి వెంకటి, సాడిగే రాజేశ్వర్, కాల్వ రవి, విజయ్, రాహుల్ ఉన్నారు.

యోగా శిక్షకుల నియమాకానికి ఇంటర్వ్యూలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆయూష్‌లో యోగ శిక్షకుల నియమానికి మంగళవారం రిమ్స్ ఆవరణలో నిర్వహించిన ఇంటర్వ్యూలకు అనూహ్య స్పందన వచ్చింది. వరంగల్ ఆర్డీ డాక్టర్ ప్రమీలదేవి, అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ పరమేశ్వర్లు హాజరై అభ్యర్థుల సర్టిఫికేట్లను పరిశీలించి ఇంటర్వ్యూలు నిర్వహించారు. కాగా యోగాసానాలు వేయించి పలు ప్రశ్నలను అడిగారు. ఉమ్మడి జిల్లాలోని 41 వెల్నెస్ సెంటర్ లలో యోగ శిక్షకులను నియమించేందుకు గాను రిమ్స్‌లోని ఆయూష్ కేంద్రంలో ఇంటర్వ్యులు నిర్వహించారు. జిల్లాల వారీగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి, రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయూష్ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ పరమేశ్వర్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 844 మంది యోగ శిక్షకులను నియమించడంలో భాగంగా ఇంటర్వ్యులు చేపడుతున్నామని తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ లోని 41 వెల్నెస్ సెంటర్‌లలో మేల్, ఫిమేల్ శిక్షకులు మొత్తం 82 మందిని ఎంపిక చేస్తామని తెలిపారు. పదో తరగతి పాస్ అయి ఉండి యోగ సర్టిఫికేట్‌తో పాటు రెండు సంవత్సరాల యోగ నేర్పించిన అనుభవం ఉన్న వారికి అవకాశం కల్పిస్తామని తెలిపారు. రిజర్వేషన్ కూడా ఉందని స్పష్టం చేశారు.

ప్రభుత్వ ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-మందమర్రి

మండలంలోని ప్రభుత్వ ఐటీఐలో నాలుగు విడతలుగా అడ్మిషన్స్-2024 జరిగిన తరువాత డ్రాఫ్ట్ మెన్ సివిల్‌లో 13 సీట్లు మిగిలినందున స్పాట్ ప్రవేశాలకు విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ జి దేవానంద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థులు హెచ్‌టీటీపీఎస్ ఐటిఐ.తెలంగాణ.జీఓవీ.ఇన్ వెబ్ సైట్‌లో ఈ నెల 25 నుంచి 28 ఉదయం 11 గంటలలోగా దరఖాస్తు చేసుకొని ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో కళాశాలలో హాజరుకావాలని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రచయిత రాథోడ్ శ్రావణ్‌కు వికీపీడియా సమ్మిట్‌కు ఆహ్వానం

నవతెలంగాణ-ఉట్నూరు



ఉట్నూర్‌కు చెందిన లెక్చరర్, రచయిత రాథోడ్ శ్రావణ్ అక్టోబర్ 4,5 తేదీల్లో హైదరాబాద్ నగరంలో రెండు రోజుల పాటు జరిగే జాతీయ వికీపీడియా టెక్నాలజీ సమ్మిట్ - 2024కు ఎంపికయ్యారు. బంజారా, లంబాడీ గిరిజన తెగకు సంబంధించిన సమాచారం తెలుగు వికీపీడియాలో పొందుపరచడం ద్వారా నిర్వహణ కమిటీ నుండి ఆహ్వానం అందుకున్నారు. హైదరాబాదులోని గచ్చిబౌలిలో జరిగే ఈ రెండు రోజుల సదస్సుకు దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి రచయితలతో పాటు ప్రపంచ దేశాల నుండి భారతీయ భాషల్లో రాణిస్తున్న వికీపీడియన్స్ రచయితలు ఈ టెక్నాలజీ సమ్మిట్‌కు హాజరవుతున్నారు. శ్రావణ్ రాథోడ్ ఎంపిక పట్ల ఉట్నూరు సాహితీ వేదిక కవులు, రచయితలు హర్షం వ్యక్తం చేశారు.

సేవా దృక్పథానికి మారుపేరు ఎన్ఎస్ఎస్



నవతెలంగాణ-ఉట్నూర్

సేవా దృక్పథానికి మారుపేరు ఎన్ఎస్ఎస్ అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి.ప్రతాప్‌సింగ్ అన్నారు. ఎన్ఎస్ఎస్ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్‌తో విద్యార్థులలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ జి.సాయి ప్రసాద్, డాక్టర్ నర్సింగ్‌రావు, రాజశేఖర్, డాక్టర్ రవీందర్, కరుణాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

బోథ్ : మండల కేంద్రంలోని వాగ్దేవి జూనియర్, డిగ్రీ కళాశాలలో మంగళవారం జాతీయ సేవా పథకం ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సి.ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యాభ్యాస సమయంలోనే సేవా భావాన్ని అలవర్చుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో ఉండి గ్రామాల్లో పర్యటించి వారి స్థితిగతులను తెలుసుకోవాలన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి బోనగిరి కార్తీక్ మాట్లాడుతూ జాతీయ సేవా పథకంలో భాగంగా చేపట్టబోయే కార్యక్రమాలను వివరించారు. విద్యార్థులు ఎన్ఎస్ఎస్‌లో చేరాలన్నారు. తరువాత గ్రామాలను దత్తత తీసుకుని గ్రామంలో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు దీప, సీనియర్ అధ్యాపకులు ముత్యం, సతీష్, రాజేశ్వర్, ప్రసాద్, మహేష్, హరీష్, దత్తు, పండరి, మల్లిక పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌లో ఎంజేపీ విద్యార్థి ప్రతిభ



నవతెలంగాణ-లక్షెట్టిపేట

హైదరాబాద్ ఉస్మానియా యునివర్సిటీలో ఈ నెల 19, 20న నిర్వహించిన రాష్ట్ర స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ క్రీడల్లో లక్షెట్టిపేట ఎంజేపీ విద్యార్థి బి విష్ణు హై జంప్‌లో సిల్వర్ మెడల్ సాధించాడని ఎంజేపీ ప్రిన్సిపాల్ రోనాల్డ్ కిరణ్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని పాఠశాల సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు అంకితభావంతో కష్టపడితే జాతీయ స్థాయిలో కూడా మెడల్స్ తీసుకొస్తారని అన్నారు.

కుంచావళి దర్గా అభివృద్ధికి సహకరిస్తా : ఎమ్మెల్యే అనిల్ జాదవ్



నవతెలంగాణ-తాంసి

ప్రసిద్ధిగాంచిన కుంచావళి దర్గా అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తానని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. మంగళవారం భీంపూర్ మండలంలోని అర్లి-టి గ్రామ శివారులో గుట్టపై ప్రతి ఏటా పొలాల తర్వాత వచ్చే మొదటి మంగళవారం జరిగే కుంచావళి దర్గా జాతరలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కాలినడకన వెళ్లి చాదర్ సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామస్తులందరూ కుల మతాలకతీతంగా అన్నదమ్ముళ్ల కలిసి దర్గా జాతర నిర్వహణకు డబ్బు సమకూర్చుకోవడం సంతోషమన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మొదటిసారిగా దర్గాకు రావడం సంతోషంగా ఉందన్నారు. దర్గా వద్ద కావాల్సిన వసతులు కల్పిస్తామని తెలిపారు. జాతరలో పాల్గొని ప్రజలతో కలిసి ముచ్చటిస్తూ అక్కడ ఏర్పాటు చేసిన ఓ చిరు వ్యాపారి షాపులో జామ పండ్లు కొనుగోలు చేసి నాయకులతో కలిసి తింటూ ప్రజల్లో కలిసిపోయారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ నాగయ్య మాజీ జెడ్పిటిసి సుధాకర్, రహూఫ్, భగవాండ్లు, సంజీవరెడ్డి, సంతోష్, లింబాజీ పాల్గొన్నారు. డిసిసిబి చైర్మన్ అడ్డి భోజారెడ్డి సైతం దర్గాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వసతిగృహంలో దోమల మందు పిచికారి



నవతెలంగాణ-జన్నారం

మండలంలోని తపాలాపూర్ గ్రామంలోగల సాంఘిక సంక్షేమ వసతి గహంలో మంగళవారం దోమల నివారణకు ఏసియన్ స్ప్రే చేసినట్లు హెల్త్ సూపర్‌వైజర్ కొల్లూరి కమలాకర్ తెలిపారు. వసతి గృహంలో పరిసరాల పరిశుభ్రత చేసి విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, దోమల వల్ల వచ్చే వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ,ఆశ లలిత, కాంట్రాక్టర్ మొండయ్య, సాంఘిక సంక్షేమవసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.

డిగ్రీ స్పాట్ అడ్మిషన్లు

నవతెలంగాణ-బేల

తెలంగాణలో దోస్త్ ద్వారా వివిధ దశలలో అడ్మిషన్ల ప్రక్రియ ముగిసిందని, దీంతో తెలంగాణ ఉన్నత విద్య మండలి ప్రయివేట్ కాలేజ్‌లు, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులలో స్పాట్ అడ్మిషన్‌లకు అవకాశం కల్పిస్తున్నట్టు కీర్తన డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 25 నుంచి 27 వరకు ఈ అవకాశం ఉందని పేర్కొన్నారు. అయితే ఈ దశలో జాయిన్ అయిన వారికి ప్రభుత్వ రియాంబర్స్‌మెంట్ ఉండదని వారే సంబంధింత ఫీజులు చెల్లింపు చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఇది పూర్తిగా చివరి అవకాశమని ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొవాలని కోరారు. పూర్తి వివరాలకు వైస్ ప్రిన్సిపాల్ డా. గెడం ప్రవీణ్, దోస్త్ కోఆర్డినేటర్ సాగర్‌ని సంప్రదించవచ్చుని తెలిపారు.

ప్రతిభ కనబరిచిన గురుకుల విద్యార్థినులు



నవతెలంగాణ-ఉట్నూర్

కాకతీయ యూనిర్సిటీలో 21 నుండి 23 వరకు జరిగిన ఇంటర్ కాలేజియేట్ టోర్నమెంట్(మహిళల) విభాగంలో తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల ఉట్నూర్ విద్యార్థినులు ప్రతిభ చాటారు. చెస్ పోటీల్లో కె.మల్లీశ్వరి, ఎ.ద్రుపత, రాశీకల, జ్యోతి మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. క్రాస్ కంట్రీలో ఎ.లక్ష్మి, జె.భీంబాయి, మహేశ్వరి, ఎ.లావణ్య, కె.ప్రియాంక, కె.అనిత రెండవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపాల్ బానోత్ హరిత, ఫిజికల్ డైరెక్టర్ అలివేలుమంగ, కళాశాల అధ్యాపకులు అభినందించారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నవతెలంగాణ-జన్నారం



వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మహమ్మదాబాద్ గ్రామ కార్యదర్శి మహేష్, తిమ్మాపూర్ గ్రామ కార్యదర్శి మేక లావణ్య అన్నారు. మంగళవారం మండలంలోని ఆయా గ్రామాల్లో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన రహదారి గుండా ఉన్న చెత్తాచెదారాన్ని శుభ్రం చేశారు. అనంతరం గ్రామ ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఇళ్ల చుట్టూ మురుగనీరు చేరకుండా చూసుకోవాలన్నారు. మరుగునీరు చేరడం వల్ల ఈగలు, దోమల వాలి మలేరియా డెంగు లాంటి ప్రాణాంతకారమైన వ్యాధులు సంభవించే ప్రభావం ఉందన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు జాడి సంజీవరాణి, గంజాయిల జమున, ఉప్పు నిర్మల, ఆశా కార్యకర్త రజిత, గ్రామస్తులు పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయ పునర్ నిర్మాణానికి దాతల విరాళం

నవతెలంగాణ-జన్నారం

మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో హనుమాన్ ఆలయ పునర్నిర్మాణం కోసం కిష్టాపూర్ గ్రామానికి చెందిన అనుమల చంద్రయ్య జ్ఞాపకార్థం వారి మనవడు అనుముల వేణుమాధవ్ రూ.లక్ష అదే గ్రామానికి చెందిన, ఉపాధ్యాయుడు బైరిలకి లక్ష్మీనారాయణ, రూ.లక్ష అలాగే నోముల చంద్రశేఖర్ రూ.51 వేలు, బ్రాహ్మణపెల్లి కృష్ణ రూ.25000 చిందం దినేష్ రూ.21 వేల విరాళాన్ని ఆలయ పునర్నిర్మాణ కమిటీకి మంగళవారం అందించారు. ఈ సందర్భంగా హనుమాన్ ఆలయ పునర్ నిర్మాణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయాన్ని త్వరలో పునర్నిర్మిస్తామన్నారు. దాతలు ముందుకు వచ్చి హనుమాన్ ఆలయ పునర్నిర్మాణంలో పాలుపంచుకోవాలని కోరారు.